RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 59 పేజీలు: 08 గురువారం 14 ఆగస్టు 2025

# సహాయ చర్యల్లో పాల్గొనండి

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విపతర పరిస్థితుల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు వర్ష బాధితులకు అండగా నిలవాలని సూచించారు.వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించిన వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పార్టీ నేతలతో బుధవారం ఆయన ఫోన్‌లో మాట్లాడారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.



## అంబేడ్కర్ వర్సిటీ డిగ్రీ, పీజీ ప్రవేశ గడువు పెంపు

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ, పీజీ కోర్సుల్లో చేరడానికి ప్రవేశ గడువును పెంచారు.డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీలతో పాటు పీజీలో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబీఏ, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ, డిప్లొమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో చేరడానికి చివరి తేదీ ఆగస్టు 30 వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.






# తెలంగాణలో టూరిస్ట్ పోలీస్ లు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో కొత్తగా పర్యాటకుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీస్ వ్యవస్థను తీసుకురానున్నట్లు డీజీపీ జితేందర్ ప్రకటించనున్నారు.తొలి దశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 27న జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్, బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటకశాఖకు పూర్తిగా సహకారం అందిస్తుందన్నారు.



# భూముల విలువల పెంపు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలు త్వరలోనే పెరగనున్నాయి. క్యాబినెట్ సమావేశంలో చర్చించిన తర్వాత భూముల విలువలను పెంచుదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించినట్లు తెలిసింది. తొలుత కోర్ అర్బన్ రీజియన్ (ఓఆర్ఆర్ లోపల) పరిధిలో భూముల మార్కెట్ విలువలు పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. కోర్ అర్బన్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతం మీద సమగ్ర అ?ధ్యయనం చేసి, ఎక్కడా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా చూసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించినట్లు తెలిసింది.

# డీజే పెడితే తాట తీస్తాం

ప్రజా గొంతుక డెస్క్ ఊరేగింపులలో డప్పుల శబ్దాలతో పెద్ద సంఖ్యలో ప్రజలు ఆనందంగా పాల్గొన్నారు. అయితే ఈ పండుగ కోసం ముంబై పోలీసులు కొన్ని కఠినమైన సూచనలు కూడా జారీ చేశారు. వినాయక చవితి సందర్భంగా డీజేలను నిషేధించడమే కాకుండా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి ముంబైలో డీజేల వాడకాన్ని బాంబే హైకోర్టు నిషేధించింది. అలాగే రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు శబ్ద స్థాయిని 50 డెసిబల్స్ కి దాటొద్దని ఆదేశించింది. అయితే ఈ నిబంధనఉల్లంఘించినవారి స్పీకర్లు, సౌండ్ బాక్సులు, డీజే సిస్టంలతో సహా అన్నిటిని స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉంది. యాంప్లిఫైడ్ మ్యూజిక్ బదులు సాంప్రదాయ వాయిద్యాలను ఉపయోగించాలని కోర్టు కోరింది.



# వీధి కుక్కలపై సుప్రీం తీర్పును పరిశీలిస్తాం

## నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం!

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఈనెలాఖరు లోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు.



ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని వీధి కుక్కలను తొలగించాలంటూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాము పరిశీలిస్తామని సీజేఐ బీఆర్ గవాయ్ బుధవారంనాడు హామీ ఇచ్చారు.విచక్షణారహితంగా కమ్యూనిటీ డాగ్స్‌ను చంపకుండా గతంలో కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని న్యాయవాది ఒకరు సీజేఐ ముందు ప్రస్తావించారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని బహిరంగ ప్రదేశాల్లో తిరుగాడే వీధి కుక్కలను తొలగించాలంటూ ఆగస్టు 11న కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. న్యాయవాది సబ్మిషన్‌పై సీజేఐ స్పందిస్తూ, వేరే న్యాయమూర్తుల ధర్మాసనం ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినందున ఆ తీర్పు ఉత్తర్వులను పరిశీలిస్తామని చెప్పారు.





RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం 14 ఆగస్టు 2025

# భారీ వర్షాల దృష్ట్యా రానున్న 72 గంటలు హై అలర్ట్.



అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా .ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/రిపోర్టర్ రాందాసు రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.రాగల 72 గంటల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు.వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత మరియు ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్ , పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు పోలీసు వారి సూచనలు ,సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్ళరాదు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు. ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%డ%బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి.వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదుని సూచించారు.

# శ్రీమతి రేణుక చౌదరి జన్మదిన వేడుకలు మధిర లో ఘనంగా నిర్వహించిన జవ్వాజి ఆనందరావు




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం జిల్లా ఆడబిడ్డ ఫైర్ బ్రాండ్ మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యులు శ్రీమతి రేణుక చౌదరి జన్మదిన వేడుకలు మధిరలో జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మధిర రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో మరియు ఆదరణ సేవా ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో కేక్ కటింగ్ లు నిర్వహించి స్వీట్స్ ఫ్రూట్స్ పంపిణీ చేసి అనంతరం ఆశ్రమాలలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జవ్వాజి ఆనందరావు మాట్లాడుతూ రేణుకా చౌదరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ రేణుకా చౌదరి సహాయ సహకారాలు మీకు మాకు ఎల్లవేళలా ఉంటాయని తెలిపినారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకటరవి మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం బాధా సత్యనారాయణ రెడ్డి జల్లేపల్లి ప్రసాద్ నాగరాజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు యువనేత రాజీనామా



ప్రాధాన్యం లభించకపోవడంతో నిర్ణయం %-% తలసాని పవన్ కుమార్ రెడ్డి కేశంపేట :ప్రజా గొంతుక కేశంపేట గ్రామానికి చెందిన యువ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలతో చురుకుగా పనిచేసి, ప్రజల్లో మంచి పేరు సంపాదించిన ఆయన, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు.అయితే, పార్టీ లో తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఆయన రాజీనామా గ్రామంలో కొందరికి ఆశ్చర్యం కలిగించింది.



# మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్ ఆశీర్వచనం

లాలమోని శ్రీరాములు కుమారుని వివాహ వేడుక ఘనంగా పెద్దరేవల్లి %-% జై కన్వెన్షన్ హాల్ పెద్దరేవల్లి, ఆగస్టు 13 (ప్రజా గొంతుక): ఆర్టీసీ డ్రైవర్ లాలమోని శ్రీరాములు ఏకైక కుమారుని వివాహ వేడుక బుధవారం పెద్దరేవల్లిలోని జై కన్వెన్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. వేదిక పూలదండలతో, విద్యుత్ దీపాలతో కళకళలాడింది.వివాహానికి మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వి. లక్ష్మీనారాయణ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు.అతిథులంతా వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతూ, సుఖసంతోషాలతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. వివాహ వేదికలో ఆనందం, స్నేహపూర్వకత, ఉత్సాహం అలముకుంది. పంచభక్ష్యపరమన్నాలతో అతిథులను ఆతిథ్యం పలికారు.

# ఎన్పీఆర్డీ సంఘానికి మహేష్ మృతి తీరని లోటు




ఎన్పీఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భుజంగ రెడ్డి సంతాపం ఫరూఖ్‌నగర్, ఆగస్టు 13 (ప్రజా గొంతుక): ఫరూఖ్‌నగర్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన మహేష్ అకాల మరణం ఎన్పీఆర్డీ కుటుంబానికి తీరని లోటు అని ఎన్పీఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.మహేష్ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు, ర్యాలీలలో స్ఫూర్తిదాయకంగా పాల్గొన్నాడని, ఎప్పుడూ ముందుండి ఇతరులకు అండగా నిలిచేవాడని ఆయన గుర్తుచేశారు.సమాజంలో దివ్యాంగుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ, తన జీవితాన్ని సహచర దివ్యాంగుల సేవకే అంకితం చేశాడని భుజంగ రెడ్డి పేర్కొన్నారు.ఇలాంటి సేవా మనసున్న వ్యక్తిని కోల్పోవడం వల్ల సంఘానికి, దివ్యాంగుల ఉద్యమానికి కలిగిన లోటు భర్తీ కానిదని ఆయన అన్నారు.మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులు ఈ దుఃఖాన్ని అధిగమించేందుకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.మహేష్ కృషిని స్మరించుకుంటూ, ఆయన కలలు నెరవేర్చేందుకు ఎన్పీఆర్డీ సంఘం కట్టుబడి ఉంటుందని భుజంగ రెడ్డి స్పష్టం చేశారు.




# హాలియా మున్సిపాలిటీలో ఇంటింటా మొక్కల పంపిణీ కార్యక్రమం

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:13 ఏక్ పేడ్ మా కే నామ్ థీమ్ తో హాలియాలో ఘనంగా ఇంటింటా మొక్కల పంపిణీ కార్యక్రమం స్థానిక 11వ వార్డు అంగడి బజార్ హాలియా పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టబడింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారాలని,ప్రతి ఒక్కరు మొక్కలను నాటి,సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, మెప్మా టి యం సి పద్మ,మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, ఆర్ పిలు, మున్సిపల్ సిబ్బంది,సఫాయి కార్మికులు,మహిళా సంఘాల సభ్యులు, పౌర సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలన్న సంకల్పంతో, హాలియా పురపాలక సంఘం ఈ విధంగా ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.



# అమ్రాబాద్‌లో ఘనంగా ‘హర్ ఘర్ తిరంగా’ ర్యాలీ

అమ్రాబాద్ బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అమ్రాబాద్ మండల కేంద్రంలో వర్షాన్ని లెక్కచేయకుండా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ‘హర్ ఘర్ తిరంగా’ ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, “హర్ ఘర్ తిరంగా” యాత్రను భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజల్లో దేశభక్తి జ్వాలను రగిలించేందుకు ప్రారంభించారు అని తెలిపారు. ప్రతి భారతీయుడు తన ఇంటిపై జాతీయ జెండా ఎగర వేయాలని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరుల కుటుంబాలను, మాజీ సైనికులను సన్మానించాలని పిలుపునిచ్చారు. రాబోయే తరాలకు స్వాతంత్ర్య సమర చరిత్రను వివరించి, దేశ గౌరవం పెంపొందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిజాల శరత్, లోకేష్ సాయి, భరత్, గోపి, మల్లేష్, శంకర్, అభిరామ్, అజయ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి ఆశయాలనుకొనసాగిస్తాం

సిపిఎం మండల కార్యదర్శి వర్ధం సైదులు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- సిపిఎం అఖిల భారత మాజీ కార్యదర్శి, అమరజీవి సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి వర్ధం సైదులు అన్నారు. సిపిఎం అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో, సిఐటియు కార్యాలయంలో జి. పర్వతాల అధ్యక్షతన ఏచూరి 73వ జయంతి వేడుక ఘనంగా జరిగింది.మొదటగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సైదులు పూలమాల అర్పించి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏచూరి చిన్న వయసులోనే విప్లవ భావాలను ఆవిష్కరించుకొని, క్రమంగా ఎదిగి సిపిఎం జాతీయ కార్యదర్శి స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి, అప్పట్లో జేఎన్యు అధ్యక్షురాలిగా ఉన్న ఇందిరాగాంధీ రాజీనామా చేయించడంలో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశంలో లౌకిక శక్తుల ఐక్యానికి ఆయన చేసిన కృషి అచంచలమని, యూపీఏ%-%1 ఏర్పాటుకు ఆయనే నాంది పలికారని అన్నారు. దేశంలో మతోన్మాద శక్తుల ఆగడాలను అరికట్టడమే ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని చెప్పారు.నెల రోజులపాటు అచ్చంపేట మండల మరియు గ్రామాలలో ఏచూరి జయంతి సభలను నిర్వహించనున్నట్టు సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జి. పర్వతాలు, రేనయ్య, అమరేందర్ గౌడ్, బాలయ్య, శివ నాయక్, కార్మికురాలు సుభద్ర, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

వలిగొండ ఆగస్టు 13 ప్రజా గొంతుక ప్రతినిధి ప్రభుత్వం యొక్క ఆదేశాలను అనుసరించి వలిగొండ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి . ఎంపీఓ కేదేశ్వర్.పర్యవేక్షకులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తెగిపడి గేదెల షెడ్డు దగ్ధం.

రెండు గేదెలు, ఐదు దూడలు మృతి, ఆరు గేదెలకు త్రీవగాయాలు. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని రైతు ఆవేదన శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 13: ప్రమాదవశాత్తు గేదెల షెడ్డుపై బోర్ కు వెళ్లే విద్యుత్ సర్వీస్ వైరు తెగిపడి భారీ ఆస్తి నష్టం జరిగిన ఘటన మెదక్ జిల్లా, శివంపేట మండలంలోని,చండి గ్రామ సమీపంలోని గల బొజ్జ తండా పంచాయతీ పరిధిలోని మాల్యా తండాలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. తాండవాసులు తెలిపిన వివరాల ప్రకారం మాల్యా తండాకు చెందిన బానోత్ లక్ష్మణ్, భానోత్ పాండు కు చెందిన గేదెల షెడ్డు పై బుధవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు బోరు మోటర్ కి వెళ్లే విద్యుత్ సర్వీస్ వైరు తెగిపడడంతో షెడ్ లో ఉన్న రెండు గేదేలు, ఐదు దూడలు, 650 గడ్డిమోపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. అలాగే ఆరు గేదే లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఫైర్ సిబ్బంది వచ్చిన తాండకు వెళ్లే రోడ్డు బురద మాయంతో ఉండడంతో ఫైర్ సిబ్బంది వాహనం ఘటన స్థలానికి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పెద్ద స్థాయిలో ఆస్తి నష్టం జరిగింది. వెంటనే అధికారులు స్పందించి గాయపడిన గేదెలకు చికిత్స అందించాలని అలాగే ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందించాలని పాడి రైతులు, తాండవాసులు కోరుతున్నారు.





వెంకటాపురం ఆగస్టు 13 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా, వెంకటాపురం, మండల పరిధిలో ఉన్న ఎంపీడీవో ఆఫీస్ సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు, మరియు కట్ల చారి, మరియు శ్రీను, మండలం సిపిఎం మండల కార్యవర్గం బృందం ఉపాధి హామీ కార్మికుల వేతనాలు చెల్లించాలని మండల ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ వినతి పత్రం ఎంపీడీవో గారికి సమర్పించారు. ఉపాధి హామీ కార్మికుల వేతనాలు చెల్లించాలని సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేశారు.



| | | | |
|---|---|---|---|
| గొల్ల వీర స్వామి, 296376, పంప్ ఆపరేటర్, పద్మావతి ఖని | అంకం రాజయ్య, 294277 కోల్ కట్టర్, పద్మావతి ఖని | పిల్లి శ్రీకాంత్, 1244657 ఇ.పి ఆపరేటర్, జె.వి.ఆర్.ఓ.సి.II | ఎం.వేణు సుధాకర్ రెడ్డి, 996112 ఎలక్ట్రీషియన్, జె.వి.ఆర్.ఓ.సి.II |
| వనమా వెంకటరమణ, 285553 ఫిట్టర్, కిష్టారం ఓసి | కుంటు సుధాకర్ , 306969 కన్వేయర్ ఆపరేటర్ , కిష్టారంఓసి | దేగటి రాంబాబు, 233679 జనరల్ అసిస్టెంట్, ఆర్ సి హెచ్ పి | ఎం. వెంకట రెడ్డి, 2920824, ఎం.వి. డ్రైవర్, జె.వి.ఆర్.సి.హెచ్.పి |

# కొత్తగూడెం ఏరియా ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 13/ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ ,79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఏరియాలో అసాధారణమైన కృషిని ప్రదర్శించిన ఉద్యోగులకు గౌరవం దక్కింది. ఈ సందర్భంగా లిలిఏరియా ఉత్తమ ఉద్యోగి (సెంట్రల్ ప్రోగ్రామ్)గా పద్మావతిఖనిలో పనిచేస్తున్న టెండల్ బిరుదుకోట కుమార కృష్ణ ఎంపికయ్యారు. ఆయనకు 15.08.2025న సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్లో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా సన్మానం జరుగనుంది.అంతేకాకుండా, వివిధ గనుల నుంచి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులు: గొల్ల వీరస్వామి, పంప్ ఆపరేటర్, పద్మావతిఖని,అంకం రాజయ్య, కోల్ కట్టర్, పద్మావతిఖని, పిల్లి శ్రీకాంత్, ఈపీ ఆపరేటర్, జేవీఆర్ ఓసీ, ఎం. వేణు సుధాకర్ రెడ్డి, ఎలక్ట్రీషియన్, జేవీఆర్ ఓసీ వనమ వెంకటరమణ, ఫిట్టర్, కిష్టారం ఓసీ కొంటు సుధాకర్, దేగటి రాంబాబు, జనరల్ అసిస్టెంట్, ఆర్.సి.హెచ్.పి, ఎం. వెంకట రెడ్డి, ఎం.వి. డ్రైవర్, జేవీఆర్ సి.హెచ్.పిఈ ఉత్తమ ఉద్యోగులందరికీ 15.08.2025న ఉదయం 9 గంటలకు రుద్రంపూర్లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్లో జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం చేతుల మీదుగా సన్మానం జరుగుతుంది.ఈ గుర్తింపు వారి అంకితభావానికి, కఠోర శ్రమకు నిదర్శనం. ఇది తోటి ఉద్యోగులందరికీ స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాము. ఈ గౌరవం పొందిన ఉద్యోగులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన సింగరేణి యాజమాన్యం

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా

సమాజాన్ని నిర్మించడానికి పోరాడుదాం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా బుధవారం నాషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్ ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు. పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేసినారు ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏవో శ్రీనివాస్, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, సిసిఆర్ బీ ఇన్స్పెక్టర్ సతీష్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, ఆర్ ఐ లు శ్రీనివాస్ వామనమూర్తి, సిపిఓ సూపరిండెంట్ లు ఇంద్రసేనారెడ్డి సందీప్, సంధ్య, వివిధ విభాగాలకు చెందిన ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.





## 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలకు
# సన్నద్ధమవుతున్న భారతావని

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 13/ : భద్రాద్రి కొత్తగూడెం మన దేశానికి 79వ స్వాతంత్ర్య దినోత్సవం. రోజున, మనం ఒక దేశంగా గడిచిన చరిత్రను గుర్తు చేసుకోవడం, భవిష్యత్తు కోసం మన కలలను పునరుద్ఘాటించడం చాలా ముఖ్యం. భారతదేశం స్వాతంత్ర్యం సాధించి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ, ఆ స్ఫూర్తి ఇంకా సజీవంగానే ఉంది. ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగా మనం నేడు స్వేచ్ఛాయుతమైన భారతావనిలో జీవిస్తున్నాము.భారత స్వాతంత్ర్య సంగ్రామం అనేది కేవలం ఒక రోజు లేదా ఒక సంఘటన కాదు, ఇది అనేక సంవత్సరాల నిరంతర పోరాటం. మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతం, సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటం, భగత్ సింగ్ విప్లవాత్మక ఆదర్శాలు ఇలా ఎంతోమంది నాయకుల మార్గాలు భిన్నమైనప్పటికీ, అందరి లక్ష్యం ఒకటే - బ్రిటిష్ పాలన నుండి విముక్తి. జలియన్‌వాలా బాగ్ దురంతం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి అనేక సంఘటనలు ఈ ప్రయాణంలో ముఖ్యమైన మైలురాళ్లుగా నిలిచాయి.స్వాతంత్ర్యం తరువాత, భారతదేశం ఒక సార్వభౌమ, గణతంత్ర దేశంగా ఎదిగింది. మనం కేవలం రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే కాకుండా, ఆర్థిక, సాంకేతిక రంగాలలో కూడా గణనీయమైన పురోగతిని సాధించాం. అంతరిక్ష పరిశోధనలు, ఐటీ రంగంలో ప్రపంచ అగ్రగామిగా, వ్యవసాయం నుండి పరిశ్రమల వరకు అనేక రంగాల్లో మనం మనదైన ముద్ర వేశాం. ఈ విజయం మనల్ని మరింత గొప్ప భవిష్యత్తు వైపు నడిపిస్తుంది.79 సంవత్సరాల ఈ ప్రయాణంలో మనం ఎన్నో విజయాలు సాధించినప్పటికీ, ఇంకా అనేక సవాళ్లు మన ముందున్నాయి. పేదరికం, నిరక్షరాస్యత, ఆర్థిక అసమానతలు, పర్యావరణ పరిరక్షణ వంటివి మనం అధిగమించాల్సిన ముఖ్యమైన సమస్యలు. వీటిని పరిష్కరించడం కోసం యువతరం ముందుకొచ్చి, తమవంతు బాధ్యతను నిర్వర్తించాలి.ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజున, మనం కేవలం జెండా ఎగరేసి, వేడుకలు జరుపుకోవడం మాత్రమే కాదు, మన దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రతిజ్ఞ చేయాలి. మనల్ని మనం మెరుగుపరుచుకుంటూ, మన చుట్టూ ఉన్న సమాజాన్ని మెరుగుపరుచుకుంటూ, మరింత సుసంపన్నమైన భారతావనిని నిర్మించడానికి కృషి చేయాలి.




## మల్కాజిగిరి జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్
# చక్రపాణి కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల దయాకర్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిది హైదరాబాద్ మల్కాజిగిరి జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చక్రపాణినీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల దయాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ విపరీతంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయట తిరుగు వద్దని అందరికీ సలహాలు ఇవ్వడం జరిగింది.




# విద్యార్థులకుబస్సు సౌకర్యం కల్పించాలి.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం: (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): చండూరు మండల పరిధిలోని బోడంగి పర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం చండూరు మండల పరిధిలోని బోడంగి పర్తి, తాస్కాని గూడెం, శిర్ధపల్లి గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం లో భాగంగా స్థానిక సమస్యలను సిపిఎం సర్వే బృందంఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలకు నేర్మట, ధోని పాముల, బంగారిగడ్డ, శిర్ధపల్లి, బంగారుగడ్డ,ఇడుకుడా, తాస్కాని గూడెం,చోల్లేడు, సోలిపురం, మునుగోడు, ఈ గ్రామాల నుండి 26 ఆటోల ద్వారా విద్యార్థులు హాజరవుతున్నారని ఆయన అన్నారు. గతంలోనేర్మట నుండి బోడంగిపర్తి గ్రామానికి ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం కల్పించారు గాని మధ్యలోనే ఆర్టీసీ బస్సును బంద్ చేశార ని ఆయన అన్నారు. ప్రైవేటు వాహనాల ద్వారా ప్రయాణం చేయడం వలన విద్యార్థులు భయబ్రాంతులకు గురవుతున్నారని ఆయన అన్నారు. బోడంగిపర్తి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వర్షాలు వచ్చినప్పుడు నీరు నిల్వ ఉంటుందని, ప్రధాన రహదారి వద్ద మీరు నిలుస్తుందని ఆయన అన్నారు. వీధిలైట్ల నిర్వహణలో కొంత లోపంగా ఉందని అన్నారు. ప్రధాన రహదారి పక్కన మూలమలుపుల వద్ద వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన రాస ప్రభుత్వం కోరుతున్నారు. బోడంగిపర్తి, పుల్లెంల,శిర్ధ పల్లి, లింకు రోడ్లను పూర్తిచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆ గ్రామంలోని ప్రతి స్తంభానికి ఒక వీధిలైటు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని బజారులలో సీసీ రోడ్లు, మురికి కాల్వలు నిర్మాణం చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, ఆ గ్రామ ప్రజలు కట్కూరి సైదులు, వరికుప్పల యాదయ్య, కారింగు నరసింహ, రేవల్లి మహేష్, నల్ల చంద్రయ్య, ఎస్.కె రాజా వల్లి, కర్నాటి నరసింహ, కారింగు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# పాపన్నపేటలో ఘనంగా టిఎల్ఎం మేళ...

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 13) మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో బుధవారం టిఎల్ఎం మేళ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 50 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి సుమారు 128 ఎగ్జిబిట్లు తెచ్చారు . ఇందులో ఎంపికైన వాటిని మెదక్ జిల్లాస్థాయి ఎగ్జిబిట్ల ఎంపిక కార్యక్రమానికి తీసుకెళ్తామని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ,కుర్తివాడ,కొత్తపల్లి, కాంప్లెక్స్ హెచ్ఎంలు మహేశ్వర్,శ్రీనివాసరావు, రామ్ కిషన్ ,మహేశ్వరి, దత్తురెడ్డి, వివిధ కమిటీల ఉపాధ్యాయులు పంతులు రాజు,బాలరాజు,మంగ నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 14 ఆగస్టు 2025



# ప్లాస్టిక్ జెండాలు వద్దు - పేపర్ లేదా వస్త్ర జెండాలే ముద్దు

సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఆగస్టు 15 న జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్లాస్టిక్‌తో తయారు చేసిన భారత జాతీయ జెండాల వినియోగాన్ని నిర్మూలించడానికి తమ సంస్థ ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఆచార్య అభిలాష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ జాతీయ పతాకాలను నిలిపివేసే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా అభ్యర్థించారు.ప్లాస్టిక్ జెండాలు నాన్ బయో డిగ్రేడబుల్ వ్యర్థాలుగా మిగిలి పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయి. అంతే కాక తరచుగా చెత్తలో లేదా రోడ్లపై పడి జాతీయ పతాకానికి అవమానం కలిగిస్తున్నాయి. వాటి వలన నేలనీరు కలుషితం అవడమే కాకుండా జంతువులు మరియు మనుషుల ఆరోగ్యానికి కూడా ప్రమాదం కలుగుతుంది.పేపర్ లేదా వస్త్ర జెండాల వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించి పర్యావరణాన్ని మరియు త్రివర్ణ పతాక గౌరవాన్ని కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తగిన చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో పావని సఫియా దేవి అర్జున్, భాష విఠల్ రిషిక తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భక్తాంజనేయ స్వామి సేవ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థిని చదువుకై ఆర్థిక సాయం

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:13 శ్రీ భక్తాంజనేయ స్వామి సేవ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థిని చదువుకై ఆర్థిక సాయం స్కూల్ ఫీజు కట్టడానికి పదివేల రూపాయలు డొనేట్ చేయడం జరిగింది శ్రీ భక్తాంజనేయ స్వామి సేవ సంస్థ ఆధ్వర్యంలో ది మాస్టర్ హై స్కూల్ నల్లగొండలో ఏడవ తరగతి చదువుతున్న పులిజాల రశ్మిత యొక్క తల్లిదండ్రులు పులిజాల రమేష్ పులిజాల కవిత నిరుపేద కుటుంబానికి చెందినవారు ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నారని తెలిసి శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు తెలంగాణ యువజన సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శిసిరి ప్రగడ శ్రీనివాస శర్మ ముఖ్య సలహాదారులు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ డైరెక్టర్ ఏల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని 10000 రూపాయలు ఇవ్వడం జరిగింది



# ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ యువ నాయకులు తోకల మురళీకృష్ణ చేతులమీదుగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు

ప్రజా గొంతుక/శంషాబాద్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డులోని శీలం నాగరాజు, శీలం సిద్ధులుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, యువ నాయకులు తోకల మురళీకృష్ణ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్ పాల్గొన్నారు. చెక్కులు అందజేసిన అనంతరం తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఆపదలో ఉన్న ప్రజలకు నిజమైన ఆధారం. లబ్ధిదారులు తమ హక్కులు సకాలంలో పొందేలా కృషి చేశాం" అని పేర్కొన్నారు.లబ్ధిదారులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, యువ నాయకులు తోకల మురళీకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో రానున్న 48 గంటల్లో భారీ నుండి సూచన రెడ్ అలర్ట్ కలెక్టర్

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక ( మెదక్ ప్రతినిధి ఆగస్టు 13 )నేటి 14 తారీకు ఉదయం నుండి 16వ తారీకు ఉదయం వరకు మెదక్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి మాట్లాడారు. జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తుగానే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన సహాయక చర్యలు, అప్రమత్తతతో కూడిన సన్నద్ధతపై ఆయా శాఖల వారీగా దిశానిర్దేశం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామన్నారు.. క్షేత్ర స్థాయిలో కార్యదర్శి నుండి జిల్లా స్థాయి అధికారి వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగుల సెలవులు రద్దు చేశామన్నారు తన అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని స్పష్టం చేశారు.పశువులను ఆరుబయట మేతకు వదలకుండా ఇంటి పట్టునే వరద చేరని ప్రాంతాల్లో సురక్షితంగా ఉంచాలని సూచించారు.అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని, ఏ సమయంలో కుండపోత వర్షం పడుతుందో తెలీదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. .పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేసేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్టు చెప్పారు చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రిస్తున్నట్లు వివరించారు.ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితినిఎప్పటికప్పుడుపర్యవేక్షిస్తున్నట్లు సూచించారు.ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, మూగ జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ., అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉన్నారన్నారు..ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని, తీసుకుంటున్నట్లు చెప్పారు.. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, దారిమళ్ళింపు చర్యలలో పోలీసు , సిబ్బంది క్రియాశీలంగా పాల్గొనాలని ఆదేశించినట్లు చెప్పారు.మున్సిపల్ మరియు పంచాయతీరాజ్ సమన్వయంతోక్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు.






# పులివెందుల ఎన్నికలలో దౌర్జన్యానికి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం ముష్టికుంట గ్రామంలో వైసీపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి బోనకల్ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు ముష్టికుంట్ల గ్రామ అధ్యక్షుడు ఎస్కే షరీఫ్ గ్రామ నాయకులు బంధువు నాగభూషణం ఎస్కే రెహమాన్ మండల నాయకులు ప్రేమ్ కుమార్ మంద నాగరాజ్ ఎస్కే నభి సాహెబ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఖూనీ చేస్తుందని పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దౌర్జన్యానికి పాల్పడిందన వారు మండిపడ్డారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో కూటమి నాయకులు కార్యకర్తలు దౌర్జన్యానికి దిగి రిగ్గింగ్ కు పాల్పడ్డారని అన్నారు. ప్రజలకు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు వినియోగించుకునేందుకు అవకాశం లేకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ దాడులకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ ఏజెంట్లు పై దాడి చేసి వారి వద్ద ఉన్న ఏజెంట్ ఫారం లను చింపి వేసి వైసీపీ ఏజెంట్లు బయటకు నెట్టి వేయడం ఆ ప్రజాస్వామిక మని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాలు పడుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రజలు కూటమి ప్రభుత్వం దౌర్జన్యాలను గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చేస్తారని అన్నారు. ప్రజలకు జగన్ పై ఉన్న అభిమానాన్ని ఎవ్వరూ దెబ్బ తీయలేరని వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ప్రభంజనాన్ని సృష్టిస్తారని వారు అన్నారు.

# సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలోదిష్టిబొమ్మ దగ్ధం

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న బీజేపీ ప్రభుత్వంప్రజా గొంతుక ఆగస్టు 13 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేటర్ శక్తులకు కట్టబెట్టడాన్ని దేశ ప్రజలు అందరు ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నగరికంటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ములకలపల్లి మండల కేంద్రం లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన అనంతరం మాట్లాడుతూ.బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశ సంపదను కారు చౌకగా గుర్తు పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నదని దానికోసం చట్టసభల్లో సైతం కార్పొరేట్ అనుకూల నిర్ణయాలు చేస్తూ అనునిత్యం వారి సేవలో తరిస్తున్నదని ఇది దేశ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టని అన్నారు.దేశ ప్రజలందరూ దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు,మధు,రవికుమార్, పాయం ముత్తయ్య,మడకం ఉంగయ్య,భీమయ్య తదితరులు పాల్గొన్నారు

# జాతియ జండా వందనంలో పాల్గొని దేశభక్తిని చాటాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఆగస్టు 15 శుక్రవారం రోజున స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసే అధికారులు, రాజకీయ నాయకులు ,విద్యాసంస్థలు , యూనియన్ అధ్యక్షులు , జాతీయ జెండాకు ఉండవలసిన నియమాలు పాటించాలని బొంగుకు కషాయం ,తెలుపు,ఆకుపచ్చ రంగులు వేయాలని లేదా రంగుల పేపర్స్ అంటించాలని జాతీయ జెండా ముందు గాంధీజీ ,అంబేద్కర్ చిత్రపటాలు ఏర్పాటు చేయాలని సమయపాలన పాటించాలని ఎటువంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని మన దేశభక్తిని చాటి చెప్పాలని జాతీయ పతాకం ఎగరవేసే



ప్రతి ఒక్కరికి పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను జాతీయ జెండా కు ఉండవలసిన నియమాలు పాటించకుండా చూసి చూడనట్టు వ్యవహరించిన వారి పై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ స్పందించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ పత్రిక ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ కి తెలియజేశారు.

# స్కూల్ నుండి వెళ్లి వస్తుండగా ట్రాక్టర్ కింద పడి విద్యార్థి మృతి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఆగస్టు 13 :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం హుజుబుజుర్గ్ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి డాక్టర్ కింద పడి మృతి చెందాడని ఎస్ఐ పరమేశ్వర్ తెలిపారు వివరాలు లోకి వెళ్తే ఆత్మకూరు మండలం హుజుబుజుర్గ్ గ్రామానికి చెందిన షేక్ ఫారాజ్ అహ్మద్ అనే విద్యార్థి మంగళవారం శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు రోజువారి లాగానే పాఠశాలకు వెళ్లి స్కూల్ అయిపోగానే ఇంటికి బయలుదేరగా హుజుబుజుర్గ్ గ్రామానికి చెందిన షేక్ షబీనాబీ ట్రాక్టర్ను సయ్యద్ ఉమార్ ట్రాక్టర్ నడుపుతుండగా నేరేడుపల్లె స్కూల్ దగ్గరికి రాగానే ఇంటికి వెళ్దామని స్కూల్ దగ్గర ట్రాక్టర్ లో విద్యార్థులను ఎక్కించుకొని



హుజూబుజుర్గ్ గ్రామానికి వెళుతుండగా నేరేడుపల్లి గ్రామ పల్లె ప్రకృతి వనం మూలమలుపు వద్ద డ్రైవర్ బ్రేక్ వేయగానే వెనక కూర్చున్న పిల్లలకు గాయాలవ్వగా ముందు కూర్చున్నటువంటి షేక్ ఫరాజ్ అహ్మద్ ట్రాక్టర్ కింద పడగా విద్యార్థికి తలకు మరియు చాతికి తీవ్రంగా గాయాలవ్వగా స్థానికులు అంబులెన్స్ లో దగ్గర్లోని ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## పేదల సంక్షేమమే మా ప్రభుత్వ సంకల్పం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

మిడ్జిల్ మండలానికి 440 కొత్త రేషన్ కార్డులు %-% 2343 పాత కార్డుల్లో ఆడిషన్స్‌జడ్చర్ల నియోజకవర్గానికి ఇప్పటివరకు 22 కొత్త సబ్ స్టేషన్లు మంజూరు ప్రజా గొంతుక/మిడ్జిల్, ఆగస్టు 13:రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు. మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు."రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, పేద కుటుంబానికి భరోసా, భవిష్యత్తుకు ఆర్థిక బలం. ఎవరూ ఆకలితో ఉండకుండా, ప్రతి అర్హుడికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేరుస్తాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డూ మంజూరు చేయలేదని విమర్శిస్తూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ న్యాయం జరుగుతోందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మిడ్జిల్ మండలానికి 440 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు, 2343 పాత రేషన్ కార్డుల్లో ఆడిషన్స్ పూర్తయ్యాయని వివరించారు. అభివృద్ధి అంశాలను ప్రస్తావిస్తూ ు మిడ్జిల్%-%కొత్తపల్లి, వాడియాల%-%వయ వేముల%-%మసిగుండ్లపల్లి%-%చేన్నంపల్లి, రాణిపేట%-%సింగందొడ్డి వరకు డబుల్ రోడ్లు మంజూరైనట్లు తెలిపారు.జడ్చర్ల నియోజకవర్గానికి ఇప్పటివరకు 22 కొత్త 33/11 %ఖఎ% సబ్ స్టేషన్లు మంజూరైనట్లు చెప్పారు. కొల్లాపూర్ సభ అనంతరం సీఎం మిడ్జిల్ మండలంలోని ప్రతి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై ప్రైవేట్ సర్వే చేయాలని ఆదేశించారని గుర్తుచేశారు. డిసెంబర్ 9న ఉదండాపూర్ నిర్వాసితులకు %=ఽ=% ప్యాకేజీ పూర్తి అయిన తర్వాత మిడ్జిల్ అభివృద్ధికి భారీ నిధులు తీసుకురానున్నట్లు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఏఎంసి చైర్‌పర్సన్ తంగేళ్ల జ్యోతి, టిపిసిసి కార్యదర్శి గౌస్ రబ్బాని, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుగొల్ల

## కురుమల సమస్యపై వినతి పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి



ఈరోజు హైదరాబాద్ సచివాలయం లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి న గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి 42 బిసి రిజర్వేషన్లు అమలుపరచాలని సమస్యపై వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఇస్తూ ఆయన మాట్లాడుతూ నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని గొర్రెలు మేకలు బర్రెలు 80% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని. పాడి పశువులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కులని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు పాడి పశువులకు నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన వృద్ధులకి 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 15 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని బిసి 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలని స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల మరియు విద్యా ఉద్యోగాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని మండలానికి ఒక వారసంత నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ జిల్లాకు ఒక మానస విక్రియ కేంద్రం కేటాయించ లని వినతి పత్రం అందజేశారు అనంతరం ఎస్సీ ఎస్టి మైనారిటీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి గొల్ల కురుమల సమస్యలపైతగిన న్యాయం చేస్తామని అన్నారు ఈ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు హరిబాబు యాదవ్ ,రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు

### గురుకుల విద్యాలయ సెక్రటరీ అలుగు వర్షిణి

## నిర్ణయాలవల్ల ఇబ్బంది పడుతున్న నిత్యవసర సప్లై దారులు..రాధాకృష్ణ

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి ఈరోజు హైదరాబాద్ నాచారంలో



బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం గురుకుల విద్యాలయాల సెక్రటరీ అలుగు వర్షిణి గారి తప్పుడు నిర్ణయాల వల్ల గురుకుల విద్యార్థులు మరియు గురుకులాల నిత్యావసర సరుకుల సప్లై దారులు ఎదుర్కొంటున్న సమస్యల మీద మాట్లాడడం జరిగింది. ఈ విషయంలో సాంఘిక సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి, మరియు ముఖ్యమంత్రి, చొరవ తీసుకొని పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ , తెలంగాణ ఉద్యమకాల జేఏసీ కన్వీర్ కనుకుంట్ల విజయ్ కుమార్, మహమ్మద్ సిద్ధికి సోనూ, కన్వీనర్ మల్కరి అశోక్ బాబు,కోళ్ల వెంకటేష్, సింగం అమరేందర్, గద్ద యుగంధర్ కొమ్మ గళ్ళ వెంకటేష్, రామ కృష్ణ,తదితర నాయకులు పాల్గొన్నారు..



## బీ. ఇడి కళాశాల విద్యార్థుల హెల్త్ అండ్ వెల్ బీయింగ్ క్షేత్ర సందర్శన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ బీఈడీ కోర్సులో భాగంగా హెల్త్ అండ్ వెల్ బీయింగ్ ప్రాజెక్టు లో భాగంగా ఎలిమినేటి మాధవరెడ్డి మెమోరియల్ బి ఈ డి కాలేజ్ విద్యార్థులు చౌటుప్పల్ లోని ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించిఅక్కడి యునాని డాక్టర్ రోజీని కలిసి ఆరోగ్యము %-%జీవన విధానాల గురించి తెలుసుకోవడం జరిగింది. వివిధ రకాల రోగాలు వాటి చికిత్స పద్ధతులు నివారణ విధానాలను గురించి తెలుసుకోవడం జరిగింది. ప్రతి వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడడం కోసం అనుసరించవలసిన నియమాలను పద్ధతులను యోగాసనాలు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకున్నారు ఆహారపు అలవాట్లతో మంచి యోగాసనాల ద్వారా ఆరోగ్యాన్ని ఏవిధంగా కాపాడుకోవాలి అనే విషయాన్ని తరగతి గదుల్లో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చెప్పడం కోసం బీఈడీ చాత్రోఉపాధ్యాయులు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రోజి యోగా ఇన్స్ట్రక్టర్ ఝాన్సీ మరియు కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు

## విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ వివాహానికి త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి హాజరు

నూతన వధూవరులను ఆశీర్వదించిన గవర్నర్ హైదరాబాద్, ఆగస్టు 13(ప్రజా గొంతుక) కూకట్పల్లి నైనా కన్వెన్షన్ సెంటర్లో బుధవారం జరిగిన షాద్‌నగర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహ మహోత్సవానికి త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా గవర్నర్ నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు గురువారెడ్డి, నాయకులు గిరివర్ధన్ రెడ్డి, షాద్‌నగర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





## మత్తు యువతను చిత్తు చేస్తుంది

ఎస్ సి గురుకుల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







మాదకద్రవ్యాల వాడకంతో యువశక్తి నిర్వీర్యమవుతుందీని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల ముదిగొండ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అన్నారు. మధిర క్రిష్ణాపురం లోని గురుకులంలో జరిగిన నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహించిన సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.పలు కళాశాలల్లో యువత మత్తు పదార్థాలకు అలవాటై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. కొంతమంది శులభంగా డబ్బుసంపాదించవచ్చుననే స్వార్థంతో అమాయకులైన పిల్లలను వాడుకొని ప్రమాధకరమైన మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నారని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచిమ్చారు. గురుకుల విద్యార్థులు వారి సొంత గ్రామాలకు వెళ్ళినప్పుడు స్నేహితులతో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు దుష్ప్రభావాలపై సామూహిక ప్రతిజ్ఞ చేస్తూ చైతన్యం చేయాలని కోరారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ గత ఐదు సంవత్సరాలుగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల జరిగే నష్టాలపై దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.సామూహిక అవగాహనే లక్ష్యంగా దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినొయోగంపై చైతనకార్యక్రమాలను మర్న్ని నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి స్థాయిలో మత్తుకు చిత్తవడం పట్ల ఆదోళన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డా.టి రాములు కె.సత్యం రామయ్య,బుచ్చయ్య,అంజయ్య, మోషా నరేష్ సుధాకర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు. తరగతులవారీగా ఉపాధ్యాయులు విద్యార్ధులచేత ప్రతిజ్ఞ చేయించారు.

## స్థానిక ఎన్నికల కోసం బహుజనులు ఏకం కావాలి

బీఎస్పీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి కర్రే రమేష్.ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఆగస్టు 13 హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో స్థానిక ఎన్నికలలో బహుజనులందరం ఏకమై బహుజన రాజాధికారాన్ని సాధించుకోవాలని బహుజన సమాజ్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి కర్రె రమేష్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గర కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఆరుగ్యారంటి పథకాలు అన్ని విఫలమయ్యాయని ఎద్దేవా చేశారు రైతు రుణమాఫీలో చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని రైతు బీమా కూడా అందరికీ అందుబాటులో లేదని స్థానిక ఎన్నికలు గుర్తుకు రాగానే ప్రజాపాలన అని చెబుతూ కాలం గడుపుతుంది తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని తెలిపారు 10 ఏళ్లకు పైగా సంవత్సరాలుగా కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న భారతీయ జనతా పార్టీ వెనుకబడిన తరగతులు పేద ,మధ్యతరగతి ప్రజలను ఎస్సీలను దోపిడీ చేస్తోందని ప్రజల పట్ల నిజంగా ఎవరు శ్రద్ధ వహిస్తారో ప్రజలకు బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలియజేయాలన్నారు ఇప్పటికైనా బహుజనులు ఏకమై బహుజన రాజ్యాధికరం కోసం స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు హక్కును ఆయుధంగా వినియోగించుకొని అందరం ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని తెలిపారు.






## విద్యార్థులను ప్రతిభావంతులు చేయడమే ఉపాధ్యాయుల కర్తవ్యం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 13: మెదక్ జిల్లా. శివంపేట మండలం,చిన్న గొట్టుముక్కుల ఉన్నత పాఠశాల యందు మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా నిర్వహించడం జరిగింది.విద్యార్థులకు సులభంగా విద్య అర్థం కావడానికి మరియు పిల్లలు ఆసక్తిగా నేర్చుకోవడానికి ఈ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగపడుతుందని శివంపేట ఎంఈఓ బుచ్చా నాయక్ తెలియడం జరిగింది. ఈటిఎల్ఎం ను (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) ప్రతి పాఠశాలలో ఉపయోగించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణీతలు గా వేణుగోపాల్, సురేందర్, సునంద ఇందుమతి,మరియు వారి టీం సభ్యులు పాల్గొన్నారు.ఈ మేళలో పాల్గొన్న పాఠశాలల నుంచి 10 ఉత్తమమైన టిఎల్ఎమ్ ను జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని ఎంఈఓ బుచ్చా నాయక్ తెలియజేసినారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 14 ఆగస్టు 2025




# కేంద్ర ప్రభుత్వం రైతుల. ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మోడీ ప్రభుత్వం అమెరికా సామ్రాజవాద అడుగులకు మడుగులొత్తుతూ దేశ సార్వభౌమత్వాన్ని ట్రంప్ కు తాకట్టు పెట్టే విధంగా ఉన్నాయని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతులకు ప్రజలకు ప్రజా పంపిణీ పథకాలను పాతర వేసే దిశలో అడుగులు వేస్తున్నందుకు నిరసనగా ఈరోజు దేశవ్యాప్త పిలుపుమేరకు మర్రిగూడ మండల కేంద్రంలో రైతు సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘం ,గీత కార్మిక సంఘం సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీతా కార్మిక సంఘం నాయకులు ఎరుకల నిరంజన్, రైతు సంఘం మండల అధ్యక్షులు అల్వాల నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జక్కల అంజయ్య ,అధ్యక్షులు జిల బాలకృష్ణ, కొట్టం రాజయ్య ,వెంకటయ్య, మారయ్య ,కృష్ణయ్య, నల్లబోతు కొమరయ్య, యాదయ్య, నల్లయ్య, ఎండి నజీర్ ,రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిపైనా మువ్వెన్నలా జాతీయ జెండా ఉండాలి

( గజ్వేల్ ప్రజా గొంతుక )భారత దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15న ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలను ఎగరవేయాలని బుధవారం నాడు జాతీయ జెండాలను ఆవిష్కరించి పిలుపునిచ్చిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... ముచ్చటైనా మన మూడు రంగుల జెండాను మనం ప్రతి ఒక్కరం మన మన ఇంటిపై ఎగరవేసి ప్రతి ఒక్కరూ దేశ భక్తిని చాటుకోవాలని అన్నారు.భారత పౌరులందరూ దేశభక్తి కలిగి భిన్నత్వంలో ఏకత్వం మనదేశం అని చాటి చెప్పాలాన్నారు. సర్వ మతాలకు మన భారతదేశం పుట్టినిల్లని,స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి కోసం ప్రతి ఒక్కరం జెండా ఎగరవేయాలని తెలియజేసారు.

# డాక్టర్ ఎడ్ల అరుణ్ జ్యోతికి పీ హెచ్ డి

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు13// హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన ఎడ్ల అరుణ్ జ్యోతికి హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఈ సీ ఈ విభాగంలో ప్రొపెసర్ పీ.వి. వై.జయశ్రీ ప్రకటించినట్లు అరుణ్ జ్యోతి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలెక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో 100%ఎంఓ% నుండి 300 %ఎంఓ% వరకు ఫ్రీక్వెన్సీ పరిదిలో ఆపరేషన్ కోసం ఆప్టిమైజ్ చేయబడిన ఎఫ్ ఐ ఆర్. ఐ ఐ ఆర్ సరిపోలి న పిల్టర్లను రూపొందించడానికి వినూత్న పద్ధతులను అందిస్తుందని ఆమె తెలిపారు. హార్డ్ వేర్ లో సంక్లిస్తతను తగ్గించేటప్పుడు పని తీరును మెరుగు పరచడం లక్ష్యంగా ఈ డిజైన్లు సమర్థవంతమైన ఎఫ్ పీ జి ఎ ఆధారిత ఇంటిగ్రేషన్ ను



ప్రారంభిస్తాయని,ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్బంగా గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొపెసర్ డి.ఎస్.రావు ,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డి వి వి ఎస్ ఆర్.వర్మ,స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొపెసర్ వి ఆర్ శాస్త్రి, అసోసియేటెడ్ డైరెక్టర్ ప్రొపెసర్ ఎస్.సీతారామయ్యా, ఈ ఈ సి ఈ విభాగాధిపతి ప్రొపెసర్ టి.మాధవి పలు విభాగాల అధిపతులు,అధ్యాపకులు,సిబ్బంది,డాక్టర్ అరుణ్ జ్యోతినీ ప్రశంసించారు.కాగా సొంత గ్రామం దౌల్తాబాద్ లో కూడా ప్రశంశలు వెల్లువెత్తాయి

# ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుంది

అట్ట హాసంగా మొదటి ఇందిరమ్మఇల్లు గృహప్రవేశం రేకంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లిగృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలంరేకంపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు ఇజ్జగిరి జయ చేరాలు గృహప్రవేశము జరిగింది ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగానే ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు పేద ప్రజల సంక్షేమమే నా ధ్యేయమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు నియోజకవర్గం ప్రజలకు 3500 ఇండ్లు మంజూరు పత్రాలు ఇచ్చాము మరో 3500 ఇండ్లు మంజూరు చేయిస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ మాజీ సర్పంచ్ ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరు కిరణ్ రెడ్డి ఒలిగే నర్సింగరావు ఇంగోలి రాజేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జిలు మట్ట రాజు రొట్టె రమేష్ డైరెక్టర్లు దంజా నాయక్ హింగ రామారావు మండల నాయకులు జంగిల్ రవి అజ్మీర రవీందర్ నల్ల వెంకటయ్య పొగాకు వెంకటేశ్వర్లు బ్లాక్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య మండల యూత్ నాయకులు కోరే రాజేష్ సుకిన నాగరాజు సుకిన శ్రీను కొరకల ప్రశాంత్ ఈద సురేందర్ కొలుగూరి సుమంత్ గాండ్ల ప్రతిష్ నిజయోగవర్గ నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ జి ఓ సమావేశాన్ని విజయవంతం చేయండి

జిల్లా చైర్మన్ శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) నర్సంపేట పట్టణంలోని కార్యాలయ ఆవరణలో జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్



జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 16న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) హన్మకొండ జిల్లా చైర్మన్ పద్మ మహిపాల్ అధ్యక్షతన హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ (కేయూ) క్రాస్ రోడ్డు వద్ద ఎల్ఐసి భవనం వెనక ఉన్న ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా నేషనల్ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు బాబు యాదవ్, తెలంగాణ స్టేట్ చైర్మన్ నక్క గంగారాం, తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సందీప్ రావు, స్టేట్ జనరల్ సెక్రటరీ నాగరాజ్ చౌహాన్, ముఖ్య సలహాదారులు దుర్గణాల రాజేశ్వరరావు, స్టేట్ కన్వీనర్ విశ్వనాధుల రమేష్, స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ సౌమ్యశ్రీ, నార్త్ జోన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రావు లు హాజరవుతున్నారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల చైర్మన్ లతో పాటు కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భేతి భాస్కర్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మద్దెల శ్యామ్ కుమార్, గుండు బాబ్జీ, కర్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన - రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట పట్టణానికి చెందిన మిత్రుడు కందికొండ శ్రీనివాస్-కీఎఎశేఎఎస్వప్న దంపతుల కుమార్తె లినిఖిత - హరీష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్ ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గారు, జిల్లా నాయకులు పొనుగోటి రవీంద్రచారి ,ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు , కోశాధికారి ఘౌటం నిశాంత్ ,వినోద్,శ్రీనాథ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# రాంరెడ్డి పల్లిప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి దాతృత్వంచాటుకున్నారు

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి తన ధా తృత్వాన్నిచాటుకున్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కోరింక యాదయ్య, తన పాత పాఠశాల మౌలిక సదుపాయాల కోసం రూ:లు 20,000 చెక్కును రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్యకు అందజేశారు. అదే సమయంలో ప్రధానోపాధ్యాయులు తన సొంత ఖర్చులతో విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రత్నకుమారి పాల్గొన్నారు.




# నవజాత శిశువులందరికి రోగ నిరోధక టీకాలు వేయించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13(ప్రజా గొంతుక ):నవజాత శిశువులందరికి పోలియో సహా అన్ని రకాల రోగ నిరోధక టీకాలను సకాలంలో సమాచారం అందించి వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం పానగల్ మండల పరిధిలోని అన్నారం గ్రామపంచాయతీలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో అక్కడే చిన్నారులకు సిబ్బంది రోగ నిరోధక టీకాలు వేయడాన్ని పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువులందరికి పోలియో సహా అన్ని రకాల రోగ నిరోధక టీకాలను సకాలంలో సమాచారం అందించి వేయించాలని ఆదేశించారు. బాలింతలకు తల్లులకు టీకాలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు చేరవేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్ని వారాలకు ఏ టీకాలు వేయాలని విషయం తల్లులకు ఇచ్చే పుస్తకంలో సమాచారం ఉంటుందని దాని ఆధారంగా తల్లులు కూడా ఆసుపత్రికి తమ బిడ్డలను తీసుకువచ్చి టీకాలు వేయించుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా నవజాత శిశువులకు తల్లులు తల్లిపాలే ఇవ్వాలని, డబ్బాలు ఎట్టి పరిస్థితిలోనూ ఇవ్వవద్దని సూచించారు. తల్లిపాల ద్వారా బిడ్డలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, కాబట్టి మొదటి ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# దేశాన్ని అస్థిర పరచాలని చూసేవారికి బుద్ది చెప్పాలి

కాసం వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించిన భారతీయ జనతా యువమోర్చా చౌటుప్పల్ మండల శాఖ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పాల్గొనడం



జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో కొందరు నకిలీ గాంధీలు వేశం వేసుకొని దేశాన్ని అస్థిర పరచాలని చాలా మంది చూస్తున్నారు.వారందరికీ బుద్ది చెప్పే విదంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్క విద్యార్థులు యువకులు త్రివర్ణ పతాకాన్ని తమ ఇంటిపై ఎగురవేసి దేశభక్తిని చాటి వారికి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన,మండల అధ్యక్షులు ఖైరంకొండ అశోక్,బిజెవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,బత్తుల జంగయ్య, చినుకాని మల్లేషం,ఉప్పు బుచ్చయ్య, రిక్కల సుధాకర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం,ఆలే శ్రీధర్ బాబు,ఆలే చిరంజీవి,యువమోర్చ నాయకులు వినయ్ రెడ్డి,అంతటి నరేష్,పందుల శరత్,సంతోష్,పవన్,శివ,కార్తీక్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ బుధవారం ఆగస్టు 13, వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు మూడు రోజుల పాటు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజా రక్షణ చర్యలలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులు, ఉదృతంగా ప్రవహించే నదులు, వాగుల వద్దకు ఎవరు వెళ్లకూడదని, పోలీసు శాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల సమీపానికి వెళ్ళకూడదని, రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని, అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు. తక్షణ సహాయం, పునరావాస కేంద్రాల సమాచారం ఇతర వివరాల కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి, 24 గంటలు తక్షణ సహాయం సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని, జిల్లాలో వరద, ఘటనల సమాచారం ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందించాలని తెలిపారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.





## మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

తహసీల్దార్ పర్వీన్ షేక్ ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు13// మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హత్నూర తహసీల్దార్ పర్వీన్ షేక్ తెలిపారు.బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ప్రాజెక్ట్ పవర్ హౌస్,మరియు ప్రాజెక్ట్ గేట్ల ద్వారా వరద నీటిని వదలడం జరుగుతుందని అన్నారు. సింగూర్ ప్రాజెక్టు కు ఎగువ ప్రాంతం నుండి భారీ వర్షం సూచనల వలన ప్రాజెక్ట్ లోనికి 5000క్యూ సెక్కుల వరదనీరు వస్తుండడం వల్ల ప్రాజెక్ట్ దిగువ ప్రాంతాల వారు ,ముక్యంగా పశువులు, గొర్ల కాపర్లు,చేపల వేటకు వెళ్లి వారు,నదిలోని వెళ్లరాదని ఆమె సూచించారు.

## దిష్టిబొమ్మలు కాల్చడం కాదు...అభివృద్ధిపై కాంగ్రెస్ బహిరంగ చర్చకు రావాలి



బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13(ప్రజా గొంతుక ):వనపర్తిలో కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బోమ్మను కాల్చడం కాదని.... దమ్ముంటే వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై కాంగ్రెస్ బహిరంగ చర్చకు రావాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ డిమాండ్ చేశారు.మోడీ దిష్టిబొమ్మ దగ్ధం శవయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకుల వైఖరిని ఖండిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షులు.రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మ శవయాత్ర కార్యక్రమం చేపట్టెందుకు ముందుకు రాగ,అక్రమంగా పోలీసులు పెద్ద ఎత్తున బిజెపి జిల్లా కార్యాలయ ఆఫీసుకు తాళం వేసి కార్యకర్తలను చెల్లాచెదురు చేశారు. ఈ సందర్బంగా బీజేపీ నాయకులు నిరసిస్తూ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయం నుండి స్థానిక రాజీవ్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ వనపర్తిలో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మకు శవయాత్ర,దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.25 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం,అవినీతి రహిత పాలన అందిస్తున్న నరేంద్ర మోడీని ప్రతిపక్ష నేతలు అభిమానించడం సరికాదన్నారు.ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాలతోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మోదీ దిష్టిబొమ్మను దహనం చేయడం దేశద్రోహ చర్య కిందికి వస్తుందన్నారు.కాంగ్రెస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే ఓట్ల చోరీ,ఈవీఎం లేదా వనపర్తి అభివృద్ధి ఏదైనా బహిరంగ చర్చకు రావాలన్నారు.వనపర్తి రాజకీయాల్లో శాంతిభద్రతల సమస్యలు,నాయకుల మధ్య గ్రూపు తగాదాలు గతంలో లేవని, కానీ నేడు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్లో చేరిన కొత్త బిచ్చగాళ్లు నాయకుల మధ్య పార్టీల మధ్య తగవులు పెట్టడానికి చూస్తున్నారని అన్నారు.దిష్టిబొమ్మల దగ్ధం చేయవచ్చు కానీ బీజేపీ తలుచుకుంటే మీ ఇంటి ముందు వచ్చి మీతో బాహాబాహీకి కూడా సిద్ధంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్,కోశాధికారి భాసెట్టి శీను, మోర్చాల రాష్ట్ర నాయకులు కదిరే మధు, అలివేలమ్మ,మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ,అధికార ప్రతినిధులు పెద్ది రాజు,గజరాజుల తిరుమలేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్, కాటమోని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహాకారంతో దుగ్గొండి మండలంలక్ష్మీపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులు వేముల విష్ణువర్ధన్ రెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నం చిరంజీవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తొగరు స్వామి ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంబరగొండ రాజేశ్వరరావు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం

**వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదు అధికారులు మూడు రోజులు చాలా అప్రమత్తంగా ఉండాలి ఇబ్బందులు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు:జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రజా గొంతుక):**



రానున్న మూడు రోజులలో వనపర్తి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి జిల్లా అధికారులు, మండల అధికారులు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వాతావరణ మార్పు అప్రమత్తయ పై దిశా నిర్దేశం చేశారు.వనపర్తి జిల్లా ఇప్పటివరకు ఎల్లో జోన్లో ఉండగా ప్రస్తుతం రెడ్ జోన్ లోకి వచ్చేసినట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని తెలిపారు.జిల్లాలో వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు పకడ్బందీగా చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.మండల స్థాయి అధికారులు వెంటనే మండల అధికారులతో అంతర్గత సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఆయా మండలాల్లో ఉన్నటువంటి లోతట్టు ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలు, నది పరివాహక ప్రాంతాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను, పునరావాస కేంద్రాలను గుర్తించి నివేదికను రేపటి లోగా కలెక్టరేట్ కు సమర్పించాల్సిందిగా ఆదేశించారు.విపత్కర పరిస్థితిలో ఈ బాధ్యత నాది కాదని ఏ ఒక్క అధికారి తప్పించుకోవడానికి వీలులేదని ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేసే విధంగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఈ మూడు రోజులు వరకు మండల అధికారులు జిల్లా అధికారులకు ఎలాంటి సెలవులు లేవని అందరూ తమ తమ హెడ్ క్వార్టర్ లో ఉండాల్సిందేనని ఆదేశించారు.ముఖ్యంగా తహసిల్దార్లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, మండల అభివృద్ధి అధికారులు తమ హెడ్ క్వార్టర్లలో ఉంటూ పరిస్థితులను గమనిస్తూ ఏ చిన్న విపత్తు వచ్చిన వెంటనే వెళ్ళి పరిష్కరించే విధంగా చూడాలని సూచించారు.శిథిలావస్తలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివసిస్తున్న కుటుంబ సభ్యులను ఇతర సురక్షిత ఇళ్లకు గానీ, పునరావాస కేంద్రాలకు గానీ తరలించాలని ఆదేశించారు. గోడలు, దిమ్మెలు కూలి ప్రాణాలు కోల్పోవడం లేదా రోడ్డు మీద ప్రవహిస్తున్న నీటిని దాటుకుంటూ కొట్టుకుపోవడం వంటి సంఘటనలు వనపర్తి జిల్లాలో జరగకుండా అత్యంత అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా నిర్దేశించాలని అదే విధంగా పశువుల కాపర్లు పశువులను లోతట్టు ప్రాంతాలకు మెపడానికి వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు చేయాలని ఆదేశించారు.జిల్లాలో విద్యుత్ స్తంభాలు పడి లేదా వైర్లు తెగి మనుషులు, పశువులు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్తితి రావద్దని, విద్యుత్ అధికారులు ఈ మూడు రోజులు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ హెచ్చరించారు.విద్యుత్ సిబ్బంది వాహనాలతో సిద్ధంగా ఉండాలని, ఎక్కడైనా స్తంభాలు విరగడం, లేదా వైర్లు తెగటం వంటి సమస్యలు వస్తె వెంటనే విద్యుత్ లైన్ ఆపేసి సంఘటనా స్థలానికి చేరుకొని మరమ్మతులు చేసే విధంగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. విపత్తును ఎదుర్కొనేందుకు కలెక్టరేట్ లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు వర్షాల వల్ల ఏర్పడే విపత్తును ఎప్పటికీ ఎప్పుడు తెలుసుకొని పరిష్కరించేందుకు కలెక్టరేట్ లో 24 గంటల కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబరు 08545-220351/233525 లో 24/7 రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ వంటి శాఖ సిబ్బంది ఉంటారని ఎక్కడైనా ఏదైనా విపత్కర పరిస్థితి తలెత్తితే వెంటనే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ రానున్న మూడు రోజులు విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీస్ సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. వాగులు వంకలు రోడ్డు పై నుంచి పారుతుంటే అట్టి విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు తీసుకునే విధంగా పోలీస్ అధికారులు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక యువత సిద్ధంగా ఉండి సమన్వయంతో పరిష్కరించే విధంగా ఉండాలని ఆదేశించారు.సరళాసాగర్ డ్యాం ఆటోమేటిక్ గా సైఫాన్ అయి నీరు పారుతుందని అలాంటి స్థలాల్లో ముందుగానే పోలీస్, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలు రోడ్డు దాటకుండా బారికేడింగ్ చేయడం, సిబ్బందిని అక్కడే పెట్టడం, సూచిక బోర్డు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.నది పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల పై ప్రధానంగా దృష్టి పెట్టాలని, ప్రజలు ప్రవహిస్తున్న వాగులు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామానికి గ్రామ పోలీస్ ను పంపించి శిథిలావస్తలో ఉన్న ఇళ్లను గుర్తించడం, వాగులు, వంకల ప్రవాహం పై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వడం వంటి ముందు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ,పోలీస్, ఇరిగేషన్,పంచాయతీరాజ్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కిమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, అందరూ జిల్లా అధికారులు, మండల అధికారులు, ఎస్.హెచ్. ఒ లు ఇతర సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 14 ఆగస్టు 2025

# ప్రజా గొంతుక పత్రిక ఎఫెక్ట్


ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
వర్షం దాటికి నీట మునిగిన పెద్దపులి నాగారం గ్రామం ప్రైమరీ స్కూల్.
13 Aug 2025 - Page 12

పెద్దపులి నాగారం ప్రైమరీ స్కూల్లో వరద పంపు ప్రాంతాలలో సందర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిరెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం నేరమా అంటూ వచ్చిన కథనాలను చూసి వెంటనే స్పందించిన మాజీ మంత్రి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 13) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిధిలోని పెద్దపులి నాగారం



గ్రామంలో ప్రైమరీ స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాసేపు విద్యార్థులతో ముచ్చటించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్న పెద్దపులి నాగారం ప్రైమరీ స్కూల్లో ఫర్నిచర్ ఉండగా వాటిని ఉపయోగించకుండా పక్కనపెట్టి



విద్యార్థులను నేల పై కూర్చోబెట్టడాన్ని గమనించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి స్కూల్ ప్రిన్సిపల్ పై మండిపడ్డారు..స్కూల్ ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండడంతో సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే త్వరిత గతిన ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ మంచే. పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బండారు.లింగంను ఆదేశించారు.. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించామన్నారు.. కార్యక్రమంలో... పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్,వైస్ చైర్మన్ డి వెంకటేశ్వర రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏ రాజు నాయక్, సీనియర్ నాయకులు పి. సుధాకర్ రెడ్డి, డి శ్రీనివాస్, ఎం. నవీన్, జాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగం, పిఏసిఎస్ డైరెక్టర్ కే. ప్రభాకర్, ఎక్స్ ఎంపీటీసీ టీ.రవీందర్, ఎక్స్ ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, రాజు,ఎం. రాఘవేందర్ రెడ్డి, శివ, వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చాయ్‌వాలా గెలుపు జీర్ణం కాక విషప్రచారమా?

రాహుల్ నాయకత్వంపై ఇండియా కూటమికే నమ్మకం లేదా? బీహార్ ఓటమి భయంతోనే అబద్ధాలు %-% బీజేపీ రాష్ట్ర నేతల ధ్వజమెత్తు షాద్ నగర్ ఆగస్టు 13(ప్రజా గొంతుక)ప్రధాని నరేంద్ర మోదీ మూడోసారి అధికారం లోకి రావడం కాంగ్రెస్ జీర్ణించుకోలేక ఓట్ల చౌర్యం అంటూ కొత్త నాటకానికి తెరతీసిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ2014కు ముందు గుజరాత్ మోడల్‌ను దేశానికి పరిచయం చేసి ఆదర్శంగా నిలిచిన మోదీ, ఈరోజు ప్రపంచంలో అత్యున్నత స్థానంలో భారత్‌ను నిలబెట్టారని తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి 400 సీట్లు వస్తే రాజ్యాంగం మార్చేస్తారని అబద్ధ ప్రచారం చేశారని, అదే కాంగ్రెస్‌కు నష్టమైందని అన్నారు. లోక్‌సభ తర్వాత హర్యానా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఢిల్లీల్లో ఓటములు ఎదురవ్వడంతో రాహుల్‌పై కూటమిలోనే విశ్వాసం కోల్పోయారని ఎద్దేవా చేశారు. బీహార్‌లో ఓటమి భయంతోనే ఫేక్ క్యాంపెయిన్ చేస్తున్నారని మండిపడ్డారు.రాహుల్ గాంధీకి నిజంగా రాజ్యాంగంపై నమ్మకం ఉంటే ఎన్నికల కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, అఫిడవిట్ ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని సవాల్ విసిరారు. నెహ్రూ, ఇందిరా, రాజీవ్ పాలనలో వెనుకబడ్డ దేశం, మోదీ వల్లే వికసిత భారత వైపు పయనిస్తోందని హైలైట్ చేశారు."రాహుల్%-%ప్రియాంకలు, తెలంగాణ, కర్ణాటక సీఎంలు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లోకి రావాలి %-% అప్పుడు వాస్తవాలు బయటపడతాయి" అని శ్రీ వర్ధన్ రెడ్డి సవాల్ చేశారు.పచ్చి అబద్ధాలు కాంగ్రెస్ విధానం %-% అందె బాబయ్యబీజేపీ రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య మాట్లాడుతూబీహార్ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఓట్ల చౌర్యం అంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతోందన్నారు. భారత్ జోడో యాత్ర ఫలితంగా రాహుల్ గాంధీ ఏమీ సాధించలేదని, అతను ప్రధాని అయితే దేశాన్ని అమ్మేస్తాడన్న భావనతోనే ప్రజలు తిరస్కరించారని అన్నారు.మోదీ పాలనలో 11వ స్థానంలో ఉన్న దేశం నాలుగో స్థానానికి చేరుకుందని, త్వరలో మూడో స్థానానికి చేరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. "మోదీ ఉన్నంతవరకు కాంగ్రెస్‌కు అధికారంలో చోటు లేదు" అని తేల్చిచెప్పారు.రాహుల్, వీర్లపల్లి శంకర్‌లకు మోదీపై విమర్శించే స్థాయి లేదని, కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలలో ఒక్కటే అమలు చేశారని, అది కూడా ఉచిత బస్సు పథకమేనని ఎద్దేవా చేశారు. దొంగ ఓట్లు ఉంటే తొలగించడంలో ఎవరూ అభ్యంతరం చెప్పరని, కానీ తప్పుడు ఆరోపణలు మాత్రం మానుకోవాలని హెచ్చరించారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఆగస్టు 13 : హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ గొట్టిముక్కుల చక్రపాణి కుమారుడు రాజేష్-స్వాతి ల వివాహ వేడుకకు భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, గ్రామశాఖ అధ్యక్షులు గాదె రాజేందర్, సీనియర్ నాయకులు దైనంపల్లి కరుణ్ బాబు,సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 13 ఆగస్టు 2025.నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి వ్యక్తిగత డ్రైవర్ శ్రీ రంగు హరికృష్ణ - రమ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దేన రమేష్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకటరెడ్డి ,మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల మల్లారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ అమిరుద్దీన్,మాజీ ఉప సర్పంచ్ కాసాని రమేష్,దొనకొండ కర్ణాకర్ రెడ్డి, కాసాని రవి, మంతుర్తి వేణు తదితరులు ఆశీర్వదించారు.




## బడంగ్ పెట్ లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలోచంద్రశేఖర్ జిఅందెలా

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బిజెపి సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి మరియు శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించినటువంటి హర్ ఘర్ కార్యక్రమంలో.. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించినటువంటి హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బిజెపి సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ జి మరియు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు త్రివర్ణ పతాకాలతో భారత్ మాతాకీ జై నినాదాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో ఉత్సాహంగా తమ దేశ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సీఈఓ మల్కా యశస్వి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.




## ఫ్లెక్సీలు ఉన్నాయి జాగ్రత్త

ప్రజా గొంతుక భీమారం మండలం రిపోర్టర్ : భీమారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారి డివైడర్ సూచికల వద్ద గత కొద్ది రోజుల నుండి ఫ్లెక్సీ లలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఫోటో వేసుకొని నెలల తరబడి ఫ్లెక్సీలు అడ్డుగా ఉండి రోడ్డు దాటుట సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, అధికారులకు ప్రజావాణిలో పలుమార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదు, అధికారులు ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఫ్లెక్సీలను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడుటకు అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ప్రయాణికులు ఆరోపించారు. అభిమానం ఉంటే హృదయాలలో మంత్రి వివేక్ వెంకటస్వామిని భద్రపరుచుకోవాలి కానీ ఫ్లెక్సీలు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుట అవివేకం అన్నారు.



## గ్రామ కార్యదర్శులు మల్టీ పర్పస్ వర్కర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం డిపిఓ శ్రీమతి కల్పన మండలములోని వివిధ గ్రామాలను సందర్శించి రానున్న 24 గంటలలో భారీ వర్షాల కారణంగా వాతావరణ సూచనలు ఉన్నందున మండలంలోని వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని శిథిలవస్తలో ఉన్న గృహాలలో నివసిస్తున్న వారిని, వారి బంధువుల ఇళ్లకు లేదా గ్రామ పంచాయతీ ఆఫీస్ కు లేదా స్కూళ్లలో వసతి ఏర్పాటు చేయాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైనేజీలో ఎప్పటికప్పుడు చెత్తను తీసివేయాలని నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిలిచిన ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని తెలిపారు వెంకటాపురం, తోపనపల్లి మరియు బొల్లికొండ గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు మరియు మల్టీపర్పస్ వర్కర్లకు సానిటేషన్ విషయంలో ఎవరు కూడా అలసత్వం ప్రదర్శించరాదని తగు ఆదేశాలు జారీ చేశారు డిపిఓ మండల పర్యటనలో మండల పంచాయతీ అధికారి జి, దయాకర్, కార్యదర్శులు శిరీష, మరియు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు



## భీమలింగం మూసి బ్రిడ్జిని సందర్శించిన కలెక్టర్

వలిగొండ ఆగస్టు 13 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో భీమ లింగం మూసి బ్రిడ్జిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం సందర్శించారు అక్కడ మూసి ఉధృతంగా ప్రవహించడంతో బ్రిడ్జిపై గుర్రపు డెక్క ఆకు పేరుకుపోవడంతో మండల అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి జెసిబి సహాయంతో తీసివేయడం జరిగింది కలెక్టర్ హనుమంతరావు వెంటమూసి బ్రిడ్జిని పరిశీలించిన వారిలో స్థానిక తహసిల్దార్ దశరథ వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ సంగెం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కుళ్లిన చికెన్ బిర్యానీ తిని యువకుడికి అస్వస్థత,

రెస్టారెంట్ ముందు ఆందోళన ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 13 / : భద్రాద్రి కొత్తగూడెం హెూటల్‌లో కుళ్లిన చికెన్‌తో చేసిన బిర్యానీ తిని ఓ యువకుడు అస్వస్థతకు గురయ్యాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం సాయంత్రం పాల్వంచకు చెందిన గణేష్, రోహిత్, షాన్వాస్ అనే ముగ్గురు యువకులు సెయింట్ మేరీస్ పాఠశాల ఎదురుగా ఉన్న రైస్ గ్రాండ్ రెస్టారెంట్‌కు వెళ్లారు.వారు ఆర్డర్ చేసిన చికెన్ బిర్యానీలో కుళ్లిపోయిన వాసన రావడంతో వారికి అనుమానం కలిగింది. అయితే, అప్పటికే దానిలో కొంత భాగాన్ని వారు తిన్నారు. దుర్వాసన రావడంతో వారు సిబ్బందిని ప్రశ్నించగా, ఈ విషయాన్ని బయట చెప్పవద్దని, బిల్లు కూడా కట్టనవసరం లేదని చెప్పినట్లు యువకులు తెలిపారు.ఈలోగా షాన్వాస్‌కు వాంతులు మొదలయ్యాయి. దీంతో అతడిని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి ఫుడ్ పాయిజన్ అయినట్లు నిర్ధారించి చికిత్స ప్రారంభించారు.మంగళవారం సాయంత్రం ఈ యువకులు ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే, బుధవారం వచ్చి శాంపిల్స్ తీసుకున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్, ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని నిర్ధారించడంపై వారికి అనుమానాలు కలిగాయి.దీంతో బుధవారం మధ్యాహ్నం యువకులు రైస్ గ్రాండ్ రెస్టారెంట్ వద్దకు వచ్చి ఆందోళన చేపట్టారు. ఇటువంటి రెస్టారెంట్లను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. డబ్బిచ్చి తమ నోరు మూయించాలని చూశారని, ఇప్పుడు ప్రశ్నిస్తే హెూటల్ యాజమాన్యం ఎదురుదాడికి దిగుతుందని వారు ఆరోపించారు. ఈ ఘటనపై హెూటల్ యాజమాన్యం, సిబ్బందిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని యువకులు తెలిపారు. గతంలో కూడా ఈ హెూటల్‌లో ఇలాంటి ఘటనలు జరిగి వివాదాల్లో నిలిచింది.

# నవ వధూ వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు13// హత్నూర మండలం నస్తీపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకులు ఏల్చాల మధు సోదరి ఉదయశ్రీ వివాహం గుమ్మడిదల



సమీపంలోని జీ ఎస్ ఎన్ గార్డెన్ లో ఘనంగా జరిగింది .ఈ వివాహానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నవ వధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఆమె వెంట హత్నూర మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, నరసింహా రెడ్డి, హత్నూర మండల మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు,, ఆశయ్య,అంబటి అర్జున్,ఇబ్రాహీం, గొల్ల కృష్ణ,శ్రీకాంత్, వీరేందర్,బి ఆర్ ఎస్ యువ నాయకులు తుమ్మల పల్లి కిషోర్, దౌల్తాబాద్ టౌన్ ప్రసిడెంట్ అజ్మత్ అలీ,తదితరులు పాల్గొన్నారు

# విద్యా వ్యవస్థ పనితీరు భవిష్యత్తులోక వర్తమానం లోకా?

ప్రజా గొంతుక భీమారం మండలం రిపోర్టర్: భీమారం మండలం ధర్మారం గ్రామపంచాయతీ రెడ్డిపెల్లి గ్రామంలో స్కూల్ బిల్డింగ్ లేక ఉపాధ్యాయుడు చెట్టు కింద విద్య బోధిస్తున్నడు. ఈ దారుణమైన పరిస్థితిని విద్యార్థులు గత రెండు సంవత్సరాల నుంచి అనుభవిస్తున్నారు. కనీసం ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి



తక్షణమే స్కూల్ బిల్డింగ్ సాంక్షన్ చేసి పిల్లల యొక్క అవస్థలను దూరం చేయాలని తల్లిదండ్రులు వాపోతున్నారు.




# మాదకద్రవ్యాల నిర్మూలన పైన సామూహిక ప్రతిజ్ఞ

ప్రజా గొంతుక ఆగస్ట్ 13 వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల బాలలు పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలల పైన సామాజిక ప్రతిజ్ఞ చేయించారు అనంతరమే డి డబ్ల్యు ఓ సుధారాణి మాట్లాడుతూ... భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి యువత విద్యార్థులు యువకులు మాద్రి క ద్రువాల పైన గంజాయి డ్రగ్స్ అనేకటువంటి మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న యువకులకు యువతకు విద్యార్థులు బానిస కావద్దని మత్తు పదార్థాల వలన జీవితాలు పాడైతాయని అని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో. సూపర్నెంట్ అరుంధతి సిబ్బంది భాస్కర్ సాయి లీల పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు సలోమి సుమ పాల్గొన్నారు



# ఉద్యమ నాయకులపైననా మీ కుట్రలు కుతంత్రాలు

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 13)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో బుధవారం విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో...రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష. అరవైయేండ్ల నిరీక్షణ.'మా తెలంగాణ మాగ్గావాలె' అని.. ఊరూవాడ ఒక్కటి చేసి సబ్బండ వర్ణాలను ఏకంచేసి తెలంగాణ సాదనలో కీలక పాత్ర వహించిన కోదండరామ్ పైననా మీ కుట్రలు నిఖార్సయిన ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని మంటగలపడానికి, అస్తిత్వాన్ని అవహేళన చేయడానికి బిఅర్ఎస్ పన్నని కుట్రలు లేవు. ఆడని డ్రామా లేదు. నాడు సమక్యవాదుల కుతంత్రాలను తిప్పికొట్టడానికి.. ఉద్యమ తీవ్రతను.. స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పడానికి దండోరా వేసి.. దండును కూడగట్టి.. 'జై తెలంగాణ' అంటూ పురుడు పోసుకున్నది కోదండరామ్ ఛైర్మన్ గా తెలంగాణ జెయింట్ యాక్షన్ కమటి. వారి ఆద్వర్యంలో సకల జనుల సమ్మే, సాగరహారం లాంటి అందోలనలతోనే కదా తెలంగాణ రాష్ట్రం సహకారం అయ్యింది. అలాంటి నికాసైన తెలంగాణ ఉద్యమ నాయకుడి పైనానా మీ అక్కసు.తెలంగాణ. ఆత్మగౌరవ ప్రతీకగా పరిపాలనా కొనసాగాలి అన్నందుకా, తెలంగాణ అస్తిత్వాన్ని గొప్పగా చాటేలా పరిపాలన ఉండాలన్నందుకా కోదండరామ్ గారిపైనా పగా.. తెలంగాణ పునర్నిర్మాణంలో ఎక్కడ ముఖ్య భూమిక పోషిస్తాడో అన్న దుష్ట సంకల్పంతో కోదండరామ్ ని పరిపాలనలో భాగస్వామ్యం కాకుండా చేసింది బిఅర్ఎస్. బిఅర్ఎస్ చేసే కుట్రలను తెలంగాణ ప్రజలు హర్షించరు అని బిఅర్ఎస్ నాయకులు గ్రహించాలని పాండురంగా రెడ్డి అన్నారు కప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# సుభాష్ చంద్ర బోస్ విగ్రహాన్ని శుద్ధిచేసిన సందీప్ అంబేద్కర్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు దేశం కోసం వారి ప్రాణాన్ని సైతం త్యాగం చేసినటువంటి గొప్ప మహనీయులు సుభాష్ చంద్ర బోస్ విగ్రహాన్ని శుద్ధి చేసే అదృష్టం మాకు దక్కిందని... గర్విస్తున్నాం అన్నారు మోడీ గారు పిలుపునిచ్చినట్టుగా హర్ ఘర్ తిరంగా లో భాగంగా ప్రతి



ఒక్కరు వారి ఇంటి మీద జాతీయ జెండాను ఎగరేయాలని. దేశం పట్ల ప్రతి ఒక్క పౌరునికి దేశ భక్తి, గౌరవం ఉండాలి అని దేశం పట్ల అంకిత భావంతో ఉండాలని ప్రతి భారతీయునికి తను సగర్వంగా జాతీయ జెండాను తమ ఇంటి పై ఆవిష్కరణ చేసే వెసులుబాటు చట్టాన్ని ప్రవేశ పెట్టిన అవకాశం కల్పించిన ఘనత గౌరవ శ్రీ ప్రధాని నరేంద్ర మోదీ గారిది అని అన్నారు. దేశాన్ని విచిన్నం చేసే శక్తుల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని. దేశ స్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరి కోయ్యను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ లను యువత అదర్శంగ తీసుకోవాలి అని పిలిపునిచ్చారు..ఈ కార్యక్రమం లో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్,జూలూరి మనీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# నర్సప్పగూడ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

14 లక్షల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభం %-% కావలి కృష్ణ యాదవ్ప్రజా గొంతుక.. నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామ ఎస్సీ కాలనీలో 14 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కావలి కృష్ణ మాట్లాడుతూ"మా ప్రియతమ నాయకుడు, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ సీసీ రోడ్లు పూర్తయితే కాలనీ ప్రజలకు మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయి" అని



అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జగ్గ శేఖర్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్ ముదిరాజ్, కాట్నా బాలరాజ్, శివకుమార్, నందు, శేఖర్, రాజు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2కే రన్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు ఆగస్టు 13,ఈ భూమి మీద ప్రకృతి ఇచ్చిన వరం గాలి. మనం పీల్చే గాలిలో ఎంతవరకు నాణ్యత ఉంది. దీని గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి అనే ఉద్దేశంతో ఆగస్టు 15 న స్వతంత్ర దినోత్సవం రోజున ఉదయం 6:00 గంటలకు, పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రి పక్కన 2%ఎ% రన్, ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు, 2%ఖ% రన్ లో పాల్గొనదలచిన వారు, 8074519163 ఫోన్ ద్వారా రిజిస్టర్ చేసుకోగలరు. ఎన్టీఆర్ ఫౌండేషన్ వారు తెలియజేశారు,




# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి రథసారధి రంగు హరికృష్ణ - రమ్య ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఎర్రల బాబు ,ఇంగోలి రాజేశ్వర్రావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి గారు జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిళ్ల నరేష్ వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొగకు వెంకటేశ్వర్లు దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అద్యక్షులు నరిగే ప్రవీణ్ మండల నాయకులు తధితరులు పాల్గొన్నారు






# పోగొట్టుకున్న ఫోన్లు అందజేత...

ప్రజాగొంతుక( పాపన్నపేట ఆగస్టు13)ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న, దొంగలించబడిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న మండలానికి చెందిన ఎనిమిది ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.బుధవారం ఠాణాలో ఎనిమిది మందికి ఫోన్లు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.



# సాయి అనిల్ కుటుంబానికి... అండగా ఉంటాం శ్రీరాములు

సాయి అనిల్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 13) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ లోని లక్ష్మీ దుర్గ కాలనీ వాస్తవ్యులు పుల్లప్ప కుమారుడు సాయి అనిల్ కుమార్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు.. విషయం తెలుసుకున్న లిరంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఈరోజు ఉదయం సాయి అనిల్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు. జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి రాష్ట్ర బీసీ మోర్చా నాయకులు మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గౌరమాదేవి శ్రీనివాస్ బంగారు అనిత ప్రభాకర్ బిజెపి సీనియర్ నాయకులు లోకం సందీప్ కుంటి భాస్కర్ తీగల సురేందర్ రెడ్డి దేశపాక జగన్ ఉపాధ్యక్షులు సైదులు, ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్ రెడ్డి కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, రాజ్ కుమార్, బీజేవైఎం నాయకులు రాహుల్, భువనచందర్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 14 ఆగస్టు 2025



# యువతమత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...

ప్రజా గొంతుక (పాపన్నపేట ఆగస్టు 13) యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.నశాముక్తలో భాగంగా జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం మత్తుపదార్థాల నిర్మూలనపై పాపన్నపేట జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు చెడు వ్యసనాల వైపు వెళ్లొద్దన్నారు.డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.మంచి అలవాట్లతో జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు కనిపిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు.సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు సంతోష్, పోలీసు సిబ్బంది బస్వరాజు, ప్రవీణ్, తదితరులున్నారు.



# మద్దూరు లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన.

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:13::సిద్దిపేట జిల్లా, మద్దూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని, ఎం.పి.డి.వో రామ్మోహన్, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, బుదవారం నాడు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతు, ప్రభుత్వ విధివిధానాలకు లోబడి ఇండ్ల నిర్మాణం జరగాలన్నారు, మరియు బేస్మెంట్లు పూర్తి చేసుకున్న వారి ఫోటోలను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని, మద్దూరు గ్రామంలో మొత్తం 25 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, అందులో 21 మంది పనులు ప్రారంభించగా 6 బేస్మెంట్లు పూర్తి చేయడం జరిగిందని, ఆ ఆరుగురిలో ముగ్గురికి లక్ష రూపాయల చొప్పున బేస్మెంట్ బిల్లు మంజూరు అయ్యిందని తెలియజేశారు. లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకుంటే పూర్తి డబ్బులు వస్తాయని తెలిపారు.



# హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో జాతీయ పతాక ఆవిష్కరణ

తన నివాసంలో జెండా ఎగరేసిన బిజెపి నేత నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి షాద్ నగర్. ప్రజా గొంతుక హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఎగరేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రారంభమైన హర్‌ఘర్‌తిరంగా ఉద్యమం దేశ ఐక్యత, జాతీయ గౌరవం, దేశభక్తి భావాలను మరింత బలోపేతం చేస్తోంది. ఈ కార్యక్రమం మనకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం, అంకితభావం, కష్టసాధనలను గుర్తుచేస్తుంది” అన్నారు.ప్రతి భారతీయుడు తన ఇంటి వద్ద జాతీయ పతాకాన్ని ఎగరేసి దేశభక్తి ఉత్సవంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్, చెట్ల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్, ప్రశాంత్ ముదిరాజ్, మల్చలం మురళి, బోయ కుర్మయ్య, గజ్జల ప్రవీణ్, రమేష్, సాయి, రాము, శివశంకర్, లింగం, గుడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించినకాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నివాళులర్పించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తోకల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి రాజమల్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చుక్క రమేష్ గారు తొగర్రాయి గ్రామ పార్టీ అధ్యక్షులు రాస చేరాలు తొగర్రాయి గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి ప్రభాకర్ ఆకస్మికంగా



మరణించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి మండల కార్యదర్శి రోహిత్ మండల అధికార ప్రతినిధి జంగిలి రవి మండల నాయకులు మట్ట రాజు సుకినే నాగరాజు సుకినే శ్రీను తొగర్రాయి గ్రామ క్లస్టర్ ఇంచార్జి ఆవుల నరసింహారెడ్డి గిన్నె మోహన్ చెల్పూరి రాజేందర్ కంత్రి స్వామి బుసాని రాజు రాస చేరాలు కొత్తపెల్లి తిరుపతి అమ్మ యాకయ్య కలువాల నరేందర్ చల్ల సుభాష్ చల్ల వేణు వర్ధన్ తొగర్రాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులను సమీక్షించిన కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం ఆగస్టు 13 రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బలవిహార్ పార్క్ లో సుమారు 1.00 కోట్ల రూపాయలతో జరుగుతున్న పనులను పరిశీలించి,ఇంకా మిగిలి ఉన్న కాంపౌండ్ వాల్ గ్రానైట్,అర్చ్,సైన్ బోర్డు,గాంధీ విగ్రహం చుట్టూ పాత్ వే,స్టెప్స్,గ్రిల్స్ ఇతర ఇతర చిన్న చిన్న పనులు కొరకు ప్రతిపాదన తయారు చెయ్యాలి అని,డిప్యూటీ కమీషనర్ సురేష్,ఎఎంఓహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ కేశవులు,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్,డిఈ దేవేందర్ ఏఈ దివ్య,ఎలక్ట్రికల్ ఏఈ లిఖిత





తో పర్యటించి ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించడం జరిగింది.అలాగే సుమారు 30.00 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్,ప్లే ఎక్విప్మెంట్స్ పరికరాలను పరిశీలించి,త్వరలోనే పార్క్ ను పెద్ద ఎత్తున్న హంగు ఆర్భాటం చేసి ప్రారంభిస్తాం అని స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు.అలాగే పార్క్ లో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ద్వారా లైటింగ్,యుబీడీ ద్వారా గార్డెనింగ్ మంజూరు అయి ఇంకా ప్రారంభం కాలేదు అని సంబంధిత అధికారులతో కలిసి పార్క్ లో సమావేశం ఏర్పాటు చేసి త్వరగా ప్రారంభించాలి అని కార్పొరేటర్ ఆదేశించారు.జిహెచ్ఎంసి పరిధిలో ఎక్కడ లేని విధంగా బాలవిహార్ పార్క్ ని తీర్చిదిద్దాం అని కార్పొరేటర్ తెలిపారు.వారితో ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్,నాయకులు పీటర్,సామ్రాట్,రవి,నాగభూషణం,హన్మంతు,మల్లేష్ తదితరులు.



# భారత సైన్యంలో యాదవ (అహీర్) రెజిమెంట్ ను ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు13) సూర్యాపేట: భారత సైన్యంలో దేశ రక్షణ దృష్ట్యా యాదవ (అహీర్) రెజిమెంట్ ను ఏర్పాటు చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. భారత సైన్యంలో యాదవ రెజిమెంట్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఎంజీ రోడ్ లోని మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడారు. 1962లో భారత్ చైనాకు జరిగిన యుద్ధంలో 124 మందిలో సింహ భాగం 114 మంది యాదవ సైనికులు వీరమరణం పొందారని వారి ప్రాణత్యాగం చిరస్మరణీయమని తెలిపారు. రెజంగ్లా రాజ్ (యాదవ) కలశ యాత్ర ఈ ఏడాది ఏప్రిల్ 24న బీహార్ రాష్ట్రంలో ప్రారంభమైందని నవంబర్ 18న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ముగుస్తుందని చెప్పారు. 1998వ సంవత్సరంలో భారత్ పాకిస్థాన్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో 19 బుల్లెట్లు తగిలినా మహేంద్ర యాదవ్ మృత్యుంజయుడుగా నిలిచిన సందర్భంగా ఆయన ధైర్యం సాహసానికి పరమవీర చక్ర అవార్డు ను పొందడం యావత్ యాదవ జాతి గొప్పతనానికి ప్రతీక అని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి లోడంగి గోవర్ధన్, జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, దురాజ్ పల్లి పెద్దగట్టు చైర్మన్ పోలేబోయిన నరసయ్య యాదవ్,మాజీ చైర్మన్ లు కోడి సైదులు యాదవ్,మద్ది శ్రీనివాస్ యాదవ్, తెలుగు దేశం రాష్ట్ర పరిశీలకులు బయ్య నారాయణ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ వజ్జె వీరయ్య యాదవ్, మట్టిపల్లి సైదులు యాదవ్, తగుళ్ల జనార్ధన్ యాదవ్,కోడి శివ,అన్నమయ్య రాము,కుర్ర నర్సయ్య, బయ్య దయాకర్,మాజీ సైనికులు జక్కుల శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసిల్దార్ దశరథ వలిగొండ ఆగస్టు 13 ప్రజా గొంతుక ప్రతినిధి భారీ వర్షాల నేపథ్యంలో వలిగొండ మండల పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వలిగొండ తహసిల్దార్ దశరథ అన్నారు భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరం అయితే తప్ప ఎవరు బయటకు వెళ్ళవద్దని అలాగే మూసి పరివాహ ప్రాంతాలలో గోర్లు, బర్లు పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలని మూసి పరివార



ప్రాంతాల్లో దరిదాపులకు వెళ్లకూడదని ఆయన హెచ్చరించారు ఎప్పటికప్పుడు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు సమాచారం అందించాలన్నారు

# సరస్వతీ పుత్రికకు ఆర్థిక సహాయం చేసిన చల్లా బ్రదర్స్

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు13) సూర్యాపేట:జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మీప్రసాద్ లు బీటెక్ చదవడానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి చెందిన ఎం. మానస అనే విద్యార్థినికి రూ 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అంద చేశారు. హైదరాబాదులో బీ.టెక్ లో సీటు రావడంతో ఖర్చుల



నిమిత్తం సహాయం చేయవలసిందిగా ఆర్యవైశ్య జిల్లా మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ను సంప్రదించగా చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మి ప్రసాద్ లు, ఎం మానసకి ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మీప్రసాద్, సిపిం పార్టీ నాయకులు మట్టపెల్లి సైదులు, బొమ్మిడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని.

నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్: ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మర్రిగూడ మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిరి పంగి శ్రీనివాస్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని గత అసెంబ్లీ ఎన్నికల్లో ముందు మంత్రి పదవి ఇస్తానని చెప్పిన అధిష్టానం మేరకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అధిష్టానం చెప్పిన ప్రకారం గా



భువనగిరి పార్లమెంటు ఎంపీ స్థానాన్ని గెలిపించుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా మునుగోడుఎమ్మెల్యే తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత రాజగోపాల్ రెడ్డి ది. అందుకే మంత్రి పదవి ఇవ్వాలని సిరిపంగి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడెం మండలకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్ రావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడాల అల్వాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నెక్కొండలో ఘనంగా హర్ ఘర్ తిరంగా జాతీయ జెండా

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం భారతీయ జనతా పార్టీ బీజేపీ నెక్కొండ మండలా అధ్యక్షులు నాయిని అనూష అశోక్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సన్నద్ధమవుతూ, దేశభక్తిని చాటి చెప్పే భాగంగా పలు కార్యక్రమాల్లో భాగంగా ముందుగా నెక్కొండ పోలీస్ స్టేషన్ సమీపంలోని మహాత్మా గాంధీ , డా బి ఆర్, అంబేద్కర్ విగ్రహాలకు బీజేపీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారుఅనంతరం పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో జాతీయ జెండాలతో భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేస్తూ వీధుల్లో సందడి చేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు, సుధానపు సారయ్య, ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్, సీనియర్ నాయకులు మరియు మాజీ అధ్యక్షులు సింగారపు సురేష్, లావుడియా శ్రీనివాస్, కాసాని వీరస్వామి, ఉల్లెంగుల రాజు, భరతం రాజు, రాకేష్, విజేందర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## భారీ వర్షాలు.. షంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఐదు విమానాలు దారి మళ్లింపు

షంషాబాద్, ఆగస్టు 14(ప్రజా గొంతుక రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణం కారణంగా రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సర్వీసులు అంతరాయం ఎదుర్కొన్నాయి. రన్‌వే కనిపించని పరిస్థితి కారణంగా ఐదు విమానాలను ఇతర గమ్యస్థానాలకు




మళ్లించారు.తిరుపతి–షంషాబాద్ రూట్‌లోని రెండు విమానాలను బెంగళూరుకు, ఇండిగోకు చెందిన మూడు విమానాలను విజయవాడకు మళ్లించినట్లు విమానాశ్రయ అధికారులు తెలిపారు. అనుకోని మార్పులతో ప్రయాణికుల బంధువులు ఆందోళన చెందగా, అనంతరం అధికారుల సమాచారం అందడంతో ఉపశమనం పొందారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిన్ననాటి మిత్రులు...

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 13) పాపన్నపేట మండల కేంద్రంలోని మంజీరా ఫంక్షన్ హాల్ లో కొడపాక తులసి రామ్ కుమారుడు కొడపాక ప్రసాద్ వివాహానికి పదవ తరగతి 2008 బ్యాచ్ మిత్రులు హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో తన చిన్ననాటి మిత్రులు ప్రేమ్ కుమార్, ప్రేమ్ కుమార్, అంబాజీ, సద్దాం హుస్సేన్,ఎండి



నయీముద్దీన్ వెంకటేష్, శ్రీనివాస్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు




## ప్రతి ఇంటిపై జాతీయ జెండాఎగరాలి

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు13) సూర్యాపేట: ప్రతి ఇంటిపై భారతీయ జాతీయ జెండా ఎగరాలని వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో కొత్త బస్టాండు వద్ద నుండి తిరంగా జండా ర్యాలీ నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చారిత్రాత్మక జెండాతో దేశ ప్రజల సంబంధం దూరంగా ఉండకుండా హృదయపూర్వక సంబంధం గా మార్చే ప్రయత్నంలో భాగమని అన్నారు. త్రివర్ణ పతాకం తమ ఇళ్ల పై ఎగురవేయటం ద్వారా ప్రతిఒక్కరిలో జాతీయభావం పెంపొందుతుందన్నారు. ప్రతి పౌరుడు లోతైన దేశభక్తిని రగిలించడానికి జాతీయ జెండా ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడానికి కృషి చేస్తుందని అన్నారు. అనంతరం కొత్త బస్టాండ్ , శంకర్ విలాస్ సెంటర్, కల్నల్ సంతోష్ బాబు విగ్రహం వరకు 104 అడుగుల భారీ జాతీయ జెండా తో జయ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ర్యాలీగా వెళ్లారు. ఈ ర్యాలీలో వి 104 ఏ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, వి 104 ఏ వాసవి యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లా రాఘవేంద్ర కాలనీలో పైపు లైన్ లీకేజ్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో గద్వాల రాయిచూర్ బైపాస్ రోడ్డు పక్కన పైపులు లీకేజ్ కావడం వలన ఆ నీరు షాపుల ముందర వచ్చి ఆగడం వలన షాపు యజమా నులకు,కస్టమర్లకు,మరియు వాన దారులకు చాలా ఇబ్బందిగా ఉంది అన్నారు. మరియు మున్సిపాలిటీ అధికారులు పునరుద్ధరణ చేయాలని కోరారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నష ముక్త భారత్ పాల్గొన్న

వెల్దుర్తి ఎస్సై రాజు ప్రజా గొంతుక న్యూస్ 13 08 2025 మెదక్ జిల్లా వెల్దుర్తిపోలీస్ స్టేషన్ పరిధిలో "నషా ముక్త భారత్" కార్యక్రమాన్ని కుకునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో ఎస్ఐ రాజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెల్దుర్తి ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, మద్యం, పొగాకు వంటి వ్యసనపదార్థాల నుండి దూరంగా ఉండే విధానాలు, వాటివల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలు గురించి వివరించారు.ప్రత్యేకంగా యువతలో వ్యసనాల పట్ల




అవగాహన పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు చేసుకోవడానికి, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడానికి విద్యార్థులకు కృషి చేయాలని వారిని కోరుతున్నారని తెలియజేశారు అనంతరం విద్యార్థులు "నషా ముక్త భారత్ %–% వ్యసన రహిత జీవనం" పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికిసహకరించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.




## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు ప్రజా గొంతుక న్యూస్ 13 8. 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నాడు మాదకద్రవ్యాల నివారణ చర్యల గురించి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు సిగరెట్ గుట్కా డ్రగ్స్ వాడకం వల్ల చాలామంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోగ్యంగా ఉండడానికి డ్రగ్స్ రహిత సమాజం ఉండాలని . విద్యార్థులు చిన్నప్పటి నుండి చెడువాడు అలవాట్లకు పాల్పడుతూ విద్యార్థులు వారి యొక్క జీవితాలను చిన్న వయసులోనే వారికి లేని పోనీ అనారోగ్యకరమైన రోగాలతో మరణించడం జరుగుతుందని అలా జరగకూడదని మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వాములు కావాలని ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా అమ్మకం కొనుగోలు లేకుండా చూడాలని ఎవరైనా డ్రగ్స్అమ్మినట్లయితే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని తెలియజేయడం జరిగిందని. కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు







## పలు వివాహా వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

నూతన వధూవరులకు ఆశీర్వాదం షాద్‌నగర్, ఆగస్టు 14 (ప్రజా గొంతుక):షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు వివాహ మహోత్సవాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరయ్యారు. వివాహ వేడుకలలో నూతన వధూవరులను ఆశీర్వదించి సుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావు, బుచ్చిగూడ వెంకట్ రెడ్డి, పి.ఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, నాయకులు కట్న రవీందర్, రంగయ్య గౌడ్, ఈశ్వర్ రాజు, బి.ఎస్. సుధీర్, బచ్చలి నర్సింహా, హన్మంత్ రెడ్డి, లంకల రాఘవేందర్, మాదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఈనాడు ప్రవీణ్, సత్యరాయణ, ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కోరే రాజు, అబ్బాస్, చెరుకు శివ, శివ చారి, అన్వారీ రాజు, గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## డివైండర్‌లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు దండు వెంకట్,కులకచర్ల మండల అధ్యక్షులు క్రరె జానీ. కులకచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రం బాబు జగ్జీవన్ రామ్ ప్రధాన చౌరస్తా చిన్న గేట్ సమీపంలో సగంవరకు మాత్రమే డివైండర్ వేసి వదిలివేయడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ పరిగి అసెంబ్లీ అధ్యక్షులు దండు వెంకట్,కులకచర్ల మండల అధ్యక్షులు క్రరె జానీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కులకచర్ల మండల కేంద్రంలోని





పెద్ద గేటు అంబేద్కర్ ప్రధాన చౌరస్తా నుండి చిన్న గేటు పెట్రోల్ పంపు వరకు కిలోమీటర్ పైగా ఉంటుంది.రోడ్డు మధ్యలో డివైడర్ లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ప్రయాణికులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా డివైడర్ లేక నిత్యం యాక్సిడెంట్లు అవుతున్నాయని సూచించారు.టూవీలర్ బైక్ లు ఎక్కువగా ఆక్సిడెంట్లకు గురవుతున్నారు.అదేవిధంగా రోడ్డు పని పూర్తిగా కంప్లీట్ కాక స్పీడ్ బ్రేకర్లు లేక ఊరు మధ్యలో ఉండడం వలన చిన్నపిల్లలకు ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.కాబట్టి ఇంత జరిగిన ప్రభుత్వ అధికారులు, రాజకీయ ముఖ్య నాయకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.స్థానిక ఎమ్మెల్యే నిత్యం సమావేశాలకు ఇదే రోడ్డు పై ప్రయాణం చేస్తున్నారు కానీ ఇన్ని రోజులు గడుస్తున్నా హరిజన వాడలో ఉన్న రోడ్డుకు డివైండర్ వేయడానికి ఏమాత్రం పట్టించుకోకపోవడం లేదని అన్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు ఉన్నారు.



## అయిజ బస్టాండులో మూత్రశాలలు దుర్వాసన...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణంలోని కొత్త బస్టాండ్ లో మూత్రశాలలు దుర్వాసన ఉన్నాయని ఆస్థానిక ప్రజలు మరియు బస్టాండ్ చుట్టూ పక్కల ఉన్న షాపుల యజమానులు,సుదూర ప్రాంతాల నుండి వచ్చినవారు ఆ మూత్ర శాలలు ఆ పరిశుభ్రత లేవని అంటున్నారు. మరియు శుభ్రపరిచే స్వీపర్లను సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు చుట్టుపక్కల ఉన్న షాప్ యజమానులు అధికారులను కోరారు.

## తెలంగాణకు వాన గండం!... సమతా ప్రకాష్

మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సమతా ప్రకాష్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని భారీ వర్షాల కారణంగా పలు లోతట్టు ప్రాంతాలలో.. ఇప్పటికే భారీ వర్షం కురుస్తున్న సందర్భంగా.. చెరువులో కుంటలు అన్ని నిండి పొర్లుతున్న సందర్భంగా.. అత్యవసరమైతేనే బయటికి రావాలంటూ.. లేదంటే బయటకి ఎటు పరిస్థితిలో రావద్దు.. విద్యుత్ స్తంభాలు దగ్గరికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే ఇంట్లో ఉన్న పెద్దలు ఎవరైతే ఉంటారో వాళ్ళ పైన ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలి ఇంకా మూడు



నాలుగు రోజులు మన తెలంగాణకు వాన గండం పొంచి ఉన్న సందర్భంగా పలు జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా.. నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని.. ఎటు పరిస్థితిలో చెట్ల కింద ఉండకూడదు.. ఎవరైనా ఆపదలో ఉంటే మాత్రం వెంటనే కార్యకర్తలు స్పందించాలి.. మహిళ నాయకురాలు సైతం మండల కేంద్రాలలో.. ప్రతి ఒక్కరూ గ్రామాలలో ఉన్న సమస్యలు తెలుసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎప్పుడూ.. ప్రజలలో ఉండాలని సమత ప్రకాష్ తెలియజేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 14 ఆగస్టు 2025

# భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎస్సైసంతోష్




ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం నేలకొండపల్లి మండలంలో గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యం లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సంతోష్ తెలిపారు. చెరువులు కుంటలు వాగుల్లో చేపలు వేటకు వెళ్లకూడదని తెలిపారు కరెంటు స్తంభాల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా చెరువులో చేపల్లో వేటకు వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే 100 నెంబర్ లేదా 8712659138 ద్వారా సమాచారం అందించాలని తెలిపారు.

# తెలంగాణ ప్రాంతాల్లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని...



–భీమ్ ఆర్మీ నాయకులు బల్గేర మోజెష్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 ( ప్రజా గొంతుక (:వర్షాలు వరదల పట్ల అప్రమత్తంగా ఉందాం. నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాను.లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రవాహం కొనసాగుతుండడం రోడ్లపై ట్రాఫిక్ భారీగా జాం అవుతు న్నాయి. మరికొన్ని రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించినందున అవసరం ఉంటే తప్పా. వర్షాల సమయంలో పౌరులు బయటికి రాకుండా జాగ్రత్తలుపాటిస్తారనిఆశిస్తున్నాను.మరి ముఖ్యంగా పిల్లల పట్ల తల్లి దండ్రులు అప్రమత్తంగా వ్యవహ రించాలని కోరుతున్నాను. వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్త గా ఉండాలని సూచిస్తున్నాను.విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదా లు గతంలో చూశాం తడిగా ఉంటా యి కాబట్టి విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచిస్తు న్నాను. కావున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవా లని జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బలిగెర గ్రామానికి చెందిన మోజేష్ భీమ్ ఆర్మీ నాయకులు అన్నారు

# విద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం ఆగస్టు 13,ప్రజలందరికీ తెలియజేయడం ఏమనగగా భారీ వర్షాలు మరియు భారీగా గాలులు వీస్తున్న ఈ సందర్భంగా విద్యుత్ శాఖ వారి ఈ క్రింది పలు సూచనల మేరకు ప్రజలందరూ అవగాహన కలిగి వుండాలని కోరడమైనది1. వర్షాలు , గాలులు ఎక్కువగా వస్తున్నప్పుడు లేదా నీటి నిలువ ఎక్కువగా ఉన్న చోట కరెంటు స్తంభాలను తాకరాదు,2. రైతులందరూ వారి విద్యుత్ మోటార్ల దగ్గర, స్టార్టర్ల దగ్గర జాగ్రత్తగా వుండవలసిందిగా కోరుతున్నాము. 3. వర్షం , గాలులు వచ్చే సమయంలో కరెంటు తీగల క్రింద గాని కరెంటు స్థంబాలు దగ్గర గాని నిలబడి ఉండరాదు,4. ఎక్కడైనా కరెంటు లైన్లు తెగి పడిన చో ,స్తంభాలు విరిగి పడిన చో సంబంధిత లైన్ మెన్ కి , సంబంధిత సబ్ స్టేషన్ కి గాని వెంటనే తెలియ పరచవలెను, 5. భారీవర్షాల కారణముగా ఏర్పడు ఎటువంటి విద్యుత్ సమస్యల పైన మీ దగ్గరలోని సబ్ స్టేషన్ కు తెలియపరచవలెను, విద్యుత్ శాఖ %ూాజు/జుూజ/దీఎజుూ% .ఎం.ఐ.జి



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

యూత్ ఉపాధ్యక్షుడు శ్రీధర్ గృహ ప్రవేశానికి హాజరైన సబితా ఇంద్రారెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల పరిధిలోని నేదునూర్ గ్రామంలో కందుకూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు నల్లి శ్రీధర్ ముదిరాజ్ నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు లిపి.సబితా ఇంద్రారెడ్డి హాజరై వ్రత తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీధర్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు... వారితో పాటు స్థానిక తాజా మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డ డిసిసిబి డైరెక్టర్ పొట్టి ఆనంద్,లేమూర్ మాజీ సర్పంచ్ గణేష్, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,సీనియర్ నాయకుడు లచ్యా నాయక్,నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు..

## భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండండి

# బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలంలో గతరెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా తడిసిన కరెంటు స్తంభాలకు,దూరంగా ఉండాలని మట్టిగోడలకు దూరంగా ఉండాలని అత్యవసరం అయితేనే తప్పపిల్లలు వృద్ధులు బయటకు రావాలని కాచిచల్లార్చిన నీటిని తాగండి దోమలు లేకుండా చూసుకోండి ఇంకొక రెండు రోజులు భారీవర్షాలకు కురిసేఅవకాశం ఉంది అని కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా వారు బోనకల్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పలు వివాహ వేడుకలు శుభకార్యాల లో పాల్గొన్న ఎమ్మెల్యే ...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (ప్రజా గొంతుక):కర్నూల్ జిల్లా కేంద్రంలోని, పలు వివాహం వేడుకలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. గద్వాల మండలం పరిధిలోని గోనుపాడు గ్రామంలో వివాహం వేడుకలో, మరియు అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం కేంద్రంలో వివాహం వేడుకలో నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి వెంట మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు



ప్రజా గొంతుక /హైదరాబాద్ /ఆగస్టు /13 రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శంతను–తేజస్వి త్రిపురాంబికలకు ఆశీస్సులు అందజేశారు.ప్రముఖ న్యాయవాది, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమ భరత్ కుమార్ –పద్మ దంపతుల కుమారుడు శంతను పెళ్లి పసుమర్తి అంబికా లక్ష్మీనర్సింహా ప్రసాద్–శోభారాణి దంపతుల కుమార్తె తేజస్వి త్రిపురాంబికతో బుధవారం ఘనంగా జరిగింది.శామీర్ పేట ఏస్ఏన్ఆర్ పుష్ప కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,వీ.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ ఏల్.రమణ,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీ.ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,చందు జనార్ధన్, జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులు ఉన్నారు.

# గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న తన్నీరు హరీష్ రావు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 13 ఆగస్టు 2025. నేడే గొప్పప్రారంభం తేదీ:14-08-2025 గురువారం రోజున ఉదయం 11 గంటలకు. నర్సంపేట లో గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న మాజీ ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ తన్నీరు హరీష్ రావు ,నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి లకు స్వాగతం సుస్వాగతం....




ఇట్లు
బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం, నర్సంపేట.

# వర్షాలకు రెండు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కుల్కచర్ల ఎస్ఐ.రమేష్ కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల ప్రజలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని కుల్కచర్ల ఎస్ఐ.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పై రెండు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రజలకు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.నేడు,రేపు పాఠశాలలాకు సెలవులు ఉన్నాయి కాబట్టి పిల్లలు బయటికి వెళ్లకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని అన్నారు.ముఖ్యంగా కూలీ పోయే స్థితిలో ఉన్న పాడుబడ్డ,లేదా శిథిలావస్తకు చేరువైన ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలని అన్నారు.అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.దీంతో పాటు కొన్ని ప్రాంతాలలో చెరువులు,వాగులు నిండు కుండలాగా మారినావి. చూడడానికి కాని చేపలు పట్టడానికి సరదా కొరకు వెళ్లరాదని,విటన్నిటికి బాధ్యత తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు.అదేవిధంగా విద్యుత్ స్థంబాల వద్దకు,ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు.వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ట్రాన్స్ ఫార్మర్లతో,కరెంటు మోటార్లతో జాగ్రత్త వహించాలని సూచించారు.అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడితే పోలీస్ వారికీ లేదా డయల్ 100 నెంబర్ కి కాల్ చేయాలని పేర్కొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న రాపోలు యాదగిరి.



ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: వై ఎల్ ఆర్ ఇబ్రహీంపట్నంలోగార్డెన్స్ లో శివన్నగూడ గ్రామం ఐతరాజు వెంకటయ్య కుమారుడు ఐతరాజు గణేశ్వివాహ వేడుక లో పాల్గొన్న మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ , మర్రిగూడ మండల మాజీ జెడ్పిటిసిమేతరి యాదయ్య,శివన్నగూడ శ్రీనీలకంఠ రామస్వామి దేవస్థానం చైర్మన్ శ్రీ రాపోలు యాదగిరి , లెంకలపల్లి,మాజీ ఉపసర్పంచ్ నందికొండ లింగారెడ్డి, వూరిపక్క మహేందర్, అంజన్ కుమార్, పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ



ప్రజా గొంతుకు ప్రతినిధి / శాయంపేట ఆగస్ట్ 13 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో శ్రావణమాసం కావడంతో పోచమ్మ తల్లి బోనాల పండుగను మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో బోనాల పండుగ ఉత్సాహంగా గ్రామస్తులు జరుపుకున్నారు. మహిళలు డప్పు చప్పుళ్లు, శివసత్తుల పునకాలతో వీధుల గుండా ఆలయాలకు చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గ్రామంలోని పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి దేవతలకు అన్నీ కులాల వారు బోనాలు సమర్పించుకున్నారు. పిల్లాపాపలు, పాడి పంటలు సమృద్ధిగా పండాలని దేవతలకు మొక్కులు చెల్లించుకు న్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భారతి నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగష్టు 13 (ప్రతినిధి) : భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఏంఐజి కాలనీలో రూ. 97.00 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం, కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం కాలనీ లో రూ. 97 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేసుకున్నామని అన్నారు. సీఎం రేవంతి రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగష్టు 13 (ప్రతినిధి) : హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీ కి చెందిన శ్రీ రాములువైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ. 25,000/- ఇరవై ఐదు వేల



రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

# టోనీ అండ్ గై లగ్జరీ సలోన్ ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగష్టు 13 (ప్రతినిధి) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ప్రింగ్ వ్యాలీ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన %టూనీ× ద +ఛీ% లగ్జరీ %సూశ్రీశీఅ% ను కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తో



కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.



# ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడలి : రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగష్టు 13 (ప్రతినిధి) : 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ గర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా, గచ్చిబౌలి డివిజన్‌లోని గోపనపల్లి గ్రామం, మంజీర డైమండ్ హైట్స్ కాలనీలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొని ప్రతి ఇంటిపై గర్వంగా జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిస్తూ, త్రివర్ణ పతాకాలను పంపిణీ చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు పిలునిచ్చిన విధంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భారతదేశంపై గౌరవం పెరిగేలా చేయాలన్నదే లక్ష్యమన్నారు అన్ని డివిజన్లలో, బూత్ స్థాయిలో తిరంగ యాత్ర విజయవంతం చెయ్యాలని నాయకులు, కార్యకర్తలను కోరారు, తాను కూడా స్వయంగా జాతీయ పతాకాన్ని ఎగురవేస్తానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివా సింగ్, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, దయాకర్, స్వామి గౌడ్ ,సురేందర్ ముదిరాజ్, మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి, నరసింహ రావు, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు సామ్రాట్ గౌడ్, కవితా భాయ్, మహిళా మోర్చ డివిజన్ అధ్యక్షురాలు ఉదయ లక్ష్మీ, డివిజన్ నాయకులు బబ్లూ, జితేందర్ సింగ్, రేవతి, శేషి, బెనర్జీ, సత్యనారాయణ, ఆశావరి, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పెంతెకోస్తు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

## పాల్గొన్న వివిధ రాష్ట్రాల దైవజనులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలోని కల్వరి పెంతెకోస్తు ప్రార్థన మందిరంలో దైవజనులు సత్య ప్రభువు ఆధ్వర్యంలో 8వ పరలోకపు ఆశీర్వాద పండుగలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల దైవజనులు, శామ్యూల్, డేవిడ్ మనీ, జాషువా, జీవన్, లు పాల్గొని సమస్తలోకంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురా రోగ్యాలతో పాడిపంటలు బాగా పండాలని దేవుని కృప ఎల్లవేళలా సమస్త లోకం పై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిరిపాటి రామదాసు, సిరిపాటి ఐలయ్య, సిరిపాటి వెంకన్న, కనకయ్య, వారణాసి నరేష్, పస్తం నరసింహులు, పత్తి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండాలి ఎమ్మార్వో సతీష్

ప్రజాగొంతుక (పాపన్నపేట, ఆగష్టు 13)భారీ వర్షాల కారణంగా సింగూర్ ప్రాజెక్టు నుండి 11 వ గేటు ద్వారా బుధవారం సాయంత్రం 8959 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేయడంతో పాపన్నపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సతీష్ కుమార్ సూచించారు. (ఘణపురం ప్రాజెక్ట్ ) వనదుర్గా ప్రాజెక్ట్,మంజీరనదిపరివాహకప్రాంతాలప్రజలు,మత్స్యకారులు,రైతులు,పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలన్నారు.



# చలో శేరిలింగంపల్లి దివ్యాంగుల మహా గర్జన

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగష్టు 13 (ప్రతినిధి) : చలో శేరిలింగంపల్లి దివ్యాంగుల మహా గర్జన మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ శేరిలింగంపల్లి దివ్యాంగుల సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఈనెల తేదీ 15 సాయంత్రం 4 గంటలకి చందానగర్ మున్సిపల్ మున్సిపల్ కళ్యాణ మండపంలో పెన్షన్ దారుల మహాగర్జన సభా నిర్వహిస్తున్నా మని దివ్యాంగుల అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వికలాంగుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీస్తూ వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత, కార్మికుల పెన్షన్ 4000 లకు కండరాల క్షీణత కలిగిన వారికి 15000 లకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ.... పెన్షన్ దారులకు అండగా నిలుస్తున్నారన్నారు. దివ్యాంగుల చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలన్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించిన

# కార్పొరేటర్ ఉప్పలపాటి



శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగష్టు 13 (ప్రతినిధి) : మియాపూర్ డివిజన్ పరిధిలోని బొల్లారం మెయిన్ రోడ్ లో శ్రీ సత్యలక్ష్మి నగర్ కాలనీ, మయూరి నగర్ కాలనీ, హెడిఎఫ్సి బ్యాంక్ హై టెన్షన్ లైన్ కింద నూతనంగా నాల మీద కల్వర్టుల నిర్మాణం చేపట్టే పరిసర ప్రాంతాలను హెచ్ఎండిఏ అధికారులు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... కల్వర్టుల నిర్మాణంతో సమస్యలను తీరుతాయని మియాపూర్ నుండి ప్రయాణించే ప్రయాణికులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని అన్నారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైనటువంటి పనులను విడతల వారీగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ప్రజలకు ట్రాఫిక్ రహిత,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిఈ.విద్యాసాగర్, ఏఈ ఆశిష్, జెఈ ఐ కె రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం డి ఈ దుర్గా ప్రసాద్, జలమండలి డిజిఎం నారాయణ, మేనేజర్ సునీత గారు, వర్కిన్స్పెక్టర్లు నవీన్, లింగయ్య, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.